WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 02 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 154
పేజీలు: 08 | వెల: రూ.2:00



## మనస్సాక్షి స్థానాన్ని టెక్నాలజీ భర్తీ చేయలేదు

**భారత న్యాయ వ్యవస్థలో సాంకేతికత పాత్ర**
**భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్**

న్యూఢిల్లీ,జూన్7(సాక్ష్యం): న్యాయపరమైన నిర్ణయాలను తీసుకునే క్రమంలో దోహదపడే ఉపకరణంగా సాంకేతికత ఉండాలే తప్ప, మనిషి మెదడు స్థానాన్ని భర్తీ చేసే పరిస్థితి రాకూడదని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

మిగతా 2 లో..



## నేటినుంచి రెండ్రోజులు పాటు చేపమందు

**నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు**

హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): బత్తిన సోదరుల ఆధ్వర్యంలో నేటి నుంచి చేప మందును పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మృగశిరకార్తె సందర్భంగా ఈ కర్యక్రమం ఏటా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం, సోమవారం రెండురోజుల

మిగతా 2 లో..

# విస్తరణకు వేళాయే..

## కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్‌సిగ్నల్

- నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం
- రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు
- రేవంత్‌రెడ్డి టీంలోకి మరో ముగ్గురు కొత్త మంత్రులు
- వివేక్, కవ్వంపల్లి, వాకిటి శ్రీహరిలకు చోటు



హైదరాబాద్,జూన్ 7(సాక్ష్యం): తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు- దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు–, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ

మిగతా 2 లో..

## రాష్ట్ర క్యాబినెట్‌లో ఎమ్మెల్యే శ్రీహరికి చోటు

**మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**జిల్లా కాంగ్రెస్ లో నూతనోత్సాహం...**
**బిబి బీసీ సంఘాల నేతల సంబరాలు..**

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం జూన్ 7: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ క్యాబినెట్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి మక్తల్ కు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యేకు రాష్ట్ర క్యాబినెట్ లో చోటు లభించింది. బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన

మిగతా 2 లో..

## కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

**కావాలనే ఈటల కమిషన్ ముందు అబద్ధాలు**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరణ**

**సుమోటోగా కమిషన్ ముందు హాజరవుతానని వెల్లడి**

హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్దాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా

మిగతా 3 లో..



## ఎన్నికల వ్యవస్థనే మార్చేశారు

- మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్..
- రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
- ఆరోపణలపై ఈసీ తీవ్ర స్పందన
- ఇది నిరాధార ఆరోపణలని వెల్లడి

న్యూఢిల్లీ,జూన్7(సాక్ష్యం): గతేడాది జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మరోమారు సంచలన ఆరోపణలు చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. బీజేపీ 'మ్యాచ్ ఫిక్సింగ్'కు పాల్పడి ఈ ఎన్నికల్లో విజయం సాధించిందని విమర్శించారు. ఈ మేరకు 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రికలో ఆయన ఒక వ్యాసం రాశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, బీజేపీ ఐదు దశల ప్రణాళిక ద్వారా ఎన్నికల ప్రక్రియను నీరుగార్చిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. 2024 లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలతో కూడిన మహాయుతి కూటమి మొత్తం 288 స్థానాలకు గాను 235 సీట్లు గెలుచుకుంది. ఇందులో



మిగతా 2 లో..

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

**ఏపీ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చింది**
**సీఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి**
**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు**

హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల

మిగతా 2 లో..

## రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ విషప్రచారం

- కాళేశ్వరంపై తప్పుడు ప్రచారాల గందరగోళం
- నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన ఘనత కేసీఆర్‌ది
- ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు
- వాస్తవాలు-దుష్ప్రచారాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్
- కాళేశ్వరం విచారణకు హాజరవుతా
- కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా
- కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు
- కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరు
- నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది
- విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా
- మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి



హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం కాళేశ్వర ప్రాజెక్టు కూలినట్లు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసికే ప్రయత్నం చేస్తున్నాయని చెప్పారు. కాళేశ్వరంపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని, తాము చెప్పే విషయాలు నూటికి నూరుపాళ్లు నిజమన్నారు. ' కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారాలు–వాస్తవాలు' అనే పేరుతో తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 203 కి.మీ సొరంగాలు, 1,531 కి.మీ గ్రావిటీ– కాలువలు, 98 కి.మీ ప్రెజర్ మెయిన్స్, 141 టీ–ఎంసీల స్టోరేజీ కెపాసిటీ–, 530 మీటర్ల ఎత్తుకు నీటి ఎత్తిపోతలు. తమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీరు ఎత్తిపోసేలా మొదట రూపకల్పన చేశారు. తమ్మిడిహట్టి వద్ద నీళ్లు తక్కువ ఉంటాయని ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాం. మేడిగడ్డ బ్యారేజీని

మిగతా 2 లో..

## తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ శ్రీరామరక్ష

**రైతు ప్రయోజనాలు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమే**
**గోదావరి, కృష్ణ దోపిడీలపై కాంగ్రెస్, బీజేపీలు మాట్లాడరు**
**కాళేశ్వరంపై కావాలనే పదేపదే అబద్ధాల ప్రచారం**
**మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని

మిగతా 2 లో..

## నగరంలో కొత్తగా 65వేల ఆటోలకు అనుమతి

**ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు చోటు**

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

మిగతా 2 లో..




## రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

- ఆదాయంకోసం సర్కార్ ఆమోదం
- 20న నోటిఫికేషన్ విడుదలకు నిర్ణయం

హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు–, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు

మిగతా 2 లో..



# సంపాదకీయం

## ఎన్‌డిఎ పక్షాలు మోడీ భజన మానాలి!

ఎన్‌డిఎ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణంచాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది.ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఎ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిఇలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పుడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసు కోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థతులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి.దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్ధతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పోరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసతరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాఖస్టీల్ కావచ్చు..ఎల్ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఎ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. వీటికోసం చంద్రబాబు,నితీశ్ తదితరులు పట్టుబట్టాలి. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఎ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.

# విస్తరణకు వేళాయే..

మొదటిపేజీ తరువాయి..

పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు– చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. అనేక ఊహాగానాలు, మంత్రులుగా పదవులకు రేసులో నిల్చిన వాళ్ల పేర్లను కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించి చివరకు వడపోసింది. రేవంత్ రెడ్డి క్యాబినెట్లోకి మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు పదవులు కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. ఇక ముగ్గురిలో ఇద్దరు దళిత సామాజికవర్గానికి చెందిన వారు కాగా..ఒకరు బీసీ నేతకు క్యాబినెట్ ర్యాంక్ కల్పిస్తోంది.చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌తో పాటు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రిపదవులు ఇచ్చేందుకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం మధ్యాహ్నం ఈ క్యాబినెట్ విస్తరణ ప్రక్రియ అధికారికంగా ప్రకటిస్తారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మరో ముగ్గురికి కొత్త మంత్రులుగా చోటు దక్కింది. పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో ఇప్పటి వరకు ఉన్న మంత్రులతో పాటు మరికొందరికి అవకాశం కల్పించింది పార్టీ హైకమాండ్. సామాజిక సమీకరణాలు, ప్రాంతాల వారిగా ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని దళిత, వెనుకబడిన సామాజికవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను కొత్త మంత్రి పదవులకు ఎంపిక చేసింది. ఇక చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను మాల సామాజికవర్గం నుంచి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ(మాదిగ)తో పాటు బీసీ నేత ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కూడా కొత్త మంత్రుల జాబితాలో చేర్చింది. కాగా కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నేతల్లో ఒకరు అయిన కాకా వెంకటస్వామి కుమారుడు గడ్డం వివేక్ . చెన్నూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఉన్నారు. %వీదీదీూ% చదివిన వివేక్, విశాఖ ఇండస్ట్రీస్‌ను స్థాపించారు. అలాగే మీడియా సంస్థనూ నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, పలుమార్లు అరెస్టయ్యారు. 2009లో పెద్దపల్లి నుండి ఎంపీగా గెలిచారు. కాంగ్రెస్, %దీ=ూ, దీఘీ%లలో పనిచేసి, 2023లో కాంగ్రెస్‌లోకి తిరిగి చేరారు. విద్య, సామాజిక సేవ, సమాజ సాధికారత కోసం విశాఖ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.100 కోట్లకు పైగా వెచ్చించారు. మాల వర్గానికి చెందిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఆశీస్సులు ఉ ఒడటంతో పదవి లభించింది. వివేక్ సోదరుడు ఎమ్మెల్యేగా ఉన్నారు. కుమారుడు ఎంపీగా ఉన్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచారు. 1965లో కరీంనగర్ జిల్లాలో జన్మించిన ఆయన, కాకతీయ మెడికల్ కాలేజీ నుండి %వీదీదీూ, మీూ% పూర్తి చేశారు. వైద్యుడిగా సుదీర్ఘ కెరీర్‌లో, ఆయన అనేక గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి, సామాజిక సేవలో తనదైన ముద్ర వేశారు. 2023 ఎన్నికల్లో రసమయి బాలకిషన్‌ను 32,365 ఓట్ల తేడాతో ఓడించారు. ఎమ్మెల్యేగా, ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, రెవెన్యూ సదస్సులు, క్రీడా టోర్నమెంట్‌లు వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. మాదిగ వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆ వర్గ ఎమ్మెల్యేలంతా పోరాడారు. ఆ వర్గం నుంచి కవ్వంపల్లికి అవకాశాన్ని హైకమాండ్ ఇస్తోంది. ముదిరాజ్ వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించడంతో వాకిటి శ్రీహరికి అవకాశం లభిస్తోంది. ఆయన నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నుండి 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డిని 17,525 ఓట్ల తేడాతో ఓడించారు. ఆయన తండ్రి వాకిటి నరసింహులు రైతు. 2001–2006 మధ్య మక్తల్ గ్రామ సర్పంచ్‌గా, 2014–2018 మధ్య జెడ్పిటిసి సభ్యుడిగా పనిచేశారు. 2024లో సమగ్ర కుటుంబ సర్వే, బీసీ కుల గణన వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రోత్సహించారు. తెలంగాణ మంత్రివర్గంలో మరో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉ ఒటాయి. రెడ్డి సామాజికవర్గం నుంచి చాలా మంది సీనియర్ నేతలు పోటీ పడుతున్నారు. వారిలో ఒకరికి ఇచ్చి మరొకరికి ఇవ్వకపోతే సమస్యలు వస్తాయని పూర్తిగా ఖాళీగా ఉంచుతున్నారు. ఆ ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారో .. కానీ వాటికి రేస్ కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

## రాష్ట్ర క్యాబినెట్‌లో ఎమ్మెల్యే శ్రీహరికి చోటు

మొదటిపేజీ తరువాయి..

వాకిటి శ్రీహరికి క్యాబినెట్ బెర్తు దొరకడం పట్ల బీసీ సంఘాల నేతలు ముదిరాజ్ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందరూ ఊహించినట్లుగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి కట్టబెట్టి మాట నిలుపుకున్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రచారం నిమిత్తం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికి మంత్రి పదవి ఇస్తామని పార్లమెంట్ అభ్యర్థిని ఎన్నికల్లో గెలిపించుకొని రావాలని వాగ్దానం చేశారు. అయితే స్వల్ప ఓట్ల తేడతో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయినప్పటికిని ఎమ్మెల్యేకి ఇచ్చిన మాట ప్రకారం సీఎం ఎట్టకేలకు నేడు మంత్రివర్గంలో వాకిటి శ్రీహరికి చోటు కల్పించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మొదటిసారిగా గెలుపొంది అసెంబ్లీలోకి



అడుగుపెట్టారు. అంతకుముందు ఆయన మక్తల్ జడ్పిటిసిగా పనిచేశారు. మక్తల్ నియోజకవర్గంలో వాకిటి శ్రీహరికి సౌమ్యుడుగా మంచి పట్టు ఉంది, పార్టీలకు అతీతంగా ఆయనకు అభిమానులు ఉన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ఎంతో కాలం నుండి పార్టీలో పని పనిచేస్తున్న వాకిటి శ్రీహరి ఉమ్మడి జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలతో సఖ్యతతో ఉ న్నారు. అదేవిధంగా పార్టీలో కూడా సీనియర్ గా సేవలందించారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ తో పాటు మక్తల్ నారాయణపేట నియోజకవర్గాలే కాకుండా ఉ మ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతుంది. నేడు వాకిటి శ్రీహరి రాష్ట్ర మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆయనకు ఏ శాఖలు కేటాయిస్తారు అనేది వేచి చూద్దాం. ఇది ఇలా ఉ ఒడగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఉ మ్మడి జిల్లాకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక్కరే మంత్రిగా కొనసాగుతున్నారు. ఇప్పుడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కడం తో జిల్లాకు రెండు మంత్రి పదవులు ఇచ్చినట్లయింది.

### సీఎంకు కృతజ్ఞతలు..

ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కులస్తులు అధికంగా ఉన్న మహబూబ్ నగర్ జిల్లాకు ఇదే సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రిని చేయడం హర్షణీయం. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం ఇచ్చిన హామీల్లో ఒకటైన ముదిరాజ్ కులస్తులను బిసి–డి నుంచి బీసీ–ఏ లో చేర్చితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజుల తో పాటు బిసి కులాలు కూడా ఒక్కటై కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తాయి.



మైత్రి యాదయ్య ముదిరాజు , బిసి జేఏసి

## మనస్సాక్షి స్థానాన్ని టెక్నాలజీ భర్తీ చేయలేదు


మొదటిపేజీ తరువాయి..

బీఆర్ గవాయ్ అన్నారు. విచక్షణ, ఇతరుల స్థితిని అర్థం చేసుకునే తత్వం, న్యాయపరమైన వివరణ వంటి విలువైన లక్షణాలను మరేదీ భర్తీ చేయలేదన్నారు. "భారత న్యాయ వ్యవస్థలో సాంకేతికత పాత్ర" అనే అంశంపై లండన్ విశ్వవిద్యాలయంలోని 'స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్' )లో సీజేఐ బీఆర్ గవాయ్ శనివారం కీలకోపన్యాసం ఇచ్చారు. ఆటోమేటెడ్ కాజ్ లిస్ట్‌లు, డిజిటల్ కియోస్క్‌లు, వర్చువల్ అసిస్టెంట్ల వంటి ఆవిష్కరణలను న్యాయవ్యవస్థ స్వాగతిస్తున్నప్పటికీ, మానవ పర్యవేక్షణ, నైతిక మార్గదర్శకాలు, బలమైన శిక్షణలను వాటి అమలులో అంతర్భాగంగా ఉండేలా చూసుకోవాలని ఆయన సూచించారు. రాజ్యాంగపరమైన, సామాజికపరమైన వాస్తవికతలకు అనుగుణంగా దేశ అవసరాలను తీర్చేలా నైతిక వ్యవస్థలకు రూపకల్పన చేయగలిగే స్థితిలో భారత న్యాయవ్యవస్థ ఉందన్నారు. సమానత్వం, గౌరవం, న్యాయం అనే విలువలను ప్రతిబింబించేలా వ్యవస్థలను నిర్మించగలిగే సాంకేతిక నైపుణ్యం, న్యాయపరమైన దూరదృష్టి, ప్రజాస్వామిక ప్రభుత్వం భారత్‌కు ఉన్నాయని సీజేఐ పేర్కొన్నారు. "సీజేఐగా బాధ్యతలు చేపట్టిన మొదటి వారంలోనే నేను సుప్రీంకోర్టుకు చెందిన సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ ప్లానింగ్ విభాగంతో సమావేశమయ్యాను. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అధునాతన సాంకేతికతలను దేశ న్యాయవ్యవస్థలో నైతిక రీతిలో ఎలా వినియోగించొచ్చు అనే దానిపై సమగ్ర నివేదికను రూపొందించమని నిర్దేశించాను" అని భారత ప్రధాన న్యాయమూర్తి గుర్తుచేశారు. "విశ్వాసం, పారదర్శకతలను మరింతగా పెంచుకునేందుకు టెక్నాలజీని వాడేలా తప్ప, న్యాయ నిర్ణయాలు తీసుకునే క్రమంలో మానవ మనస్సాక్షిని అది భర్తీ చేయకూడదు" అని సీజేఐ బీఆర్ గవాయ్ అభిప్రాయపడ్డారు. "కేసుల మేనేజ్‌మెంట్ నుంచి లీగల్ రీసెర్చ్, డాక్యుమెంట్ ట్రాన్స్‌లేషన్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ దాకా ప్రతీచోటా ఏఐ టూల్స్ వినియోగం పెరిగింది. టెక్నాలజీని న్యాయవ్యవస్థ అందిపుచ్చుకుంటోంది. అయితే ఈ సాంకేతికతను వినియోగించే క్రమంలో, అది అందించే సమాచారంపై ఆధారపడే సందర్భాల్లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి" అని ఆయన సూచించారు."న్యాయ వ్యవస్థల్లో ఏఐ నైతిక వినియోగంపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే అల్గారిథమిక్ బయాస్, తప్పుడు సమాచారం, డాటా మానిప్యులేషన్, విశ్వసనీయతకు భంగపాటు వంటి అంశాలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఉదాహరణకు ఒక క్రైమ్ కేసులోని బాధిత వ్యక్తి వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి లీక్ కాకూడదు. ఏఐ ఎర్రర్ వల్లనో, తప్పుడు ప్రొటోకాల్స్ వల్లనో ఆ సమాచారం లీకైతే ప్రమాదం. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ఏఐ టూల్స్ కల్పిత సమాచారాన్ని, ఏకపక్ష సూచనలను ఇచ్చినట్లు ఇటీవలే పలు కేసుల్లో వెల్లడి కావడం గమనార్హం" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వివరించారు. భాష, ప్రాంతం, ఆదాయం, డిజిటల్ అక్షరాస్యతలతో సంబంధం లేకుండా దేశంలోని ప్రతీ పౌరుడికి న్యాయం దొరకాలి అనేది తమ అంతిమ లక్ష్యమన్నారు. న్యాయ వ్యవస్థలో సాంకేతికతను వినియోగించినా, అది ప్రజలకు ఉపయోగపడేలా, నైతికతకు భంగం కలిగించని రీతిలో ఉండాలని పేర్కొన్నారు. ఇందుకోసం లా స్కూళ్లు, పౌర సమాజం, న్యాయసేవా సంస్థలు, ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయాలని సీజేఐ పిలుపునిచ్చారు.

# రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ విషప్రచారం

మొదటిపేజీ తరువాయి..

7 బ్లాకులుగా 85 పియర్లుగా నిర్మించారు. కాళేశ్వరం లేకుండా పంటలు పండాయని కాంగ్రెస్ చెబుతోంది. ఈ ప్రాజెక్టు వల్లనే యాసంగిలోనూ పంటలు పండాయి. ఈ ప్రాజెక్టుకు 3 వనరుల ద్వారా నీటి లభ్యత ఉంది. ఆ నీటితో వేలాది చెరువులు నింపొచ్చు. మేడిగడ్డ నుంచి మల్లన్న సాగర్ వరకు నిర్మించినవన్నీ వాడకంలోనే ఉన్నాయి. కాళేశ్వరం కింద కాలువ ద్వారానే 90 వేల ఎకరాలకు నీరు అందించొచ్చని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు గోదావరి జలాల్లో 940 టీఎంసీలు కేటాయించారు. తెలంగాణ గోదావరి జలాలను ఏనాడూ 400 టీఎంసీలకు మించి వాడుకోలేదు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగేళ్లలో అనుమతులు కూడా సాధించలేదు. ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించకుండానే కాలువల తవ్వకం పనులు చేపట్టారు. 2007లో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు వ్యయాన్ని రూ.17 వేల కోట్లుగా చెప్పారు. ప్రాజెక్టు ప్రారంభించకముందే 2011నాటికి అంచనా వ్యయాన్ని రూ.40 వేల కోట్లకు పెంచారు. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేది. కానీ, కేసీఆర్ ముందుచూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీ–ఎంసీల నీరు నిల్వ ఉ ఒడేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగింది. మేడిగడ్డ, అన్నరం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 నీటి నిల్వ సామర్థం ఉంది. ఒక్క మల్లన్న సాగర్ లోనే 50 టీ–ఎంసీల నీటి నిల్వ ఉ ఒటు–ంది. ఎస్సారెస్పీకి నీళ్లు రానప్పుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళ్లు రానపుడు, మేడిగడ్డలో నీళ్లుంటాయి. ఎక్కడా నీళ్లు లేనపుడు కూడా నీళ్లు లభ్యమయ్యే పాయింట్ మేడిగడ్డ. వర్షాలు బాగా కురిసినపుడు ఎస్సారెస్పీ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు తెచ్చుకున్నట్లు వివరించారు. మిడ్ మానేర్ లో పంప్ చేసి నుంచి అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ వరకు నీళ్లు తెచ్చుకున్నం. కాళేశ్వరంలో అంతర్భాగమైన వీటి అంతటా లక్షల ఎకరాల్లో పంటలు పండినయి. కాళేశ్వరం ప్రాజెక్టులో కట్టిన మోటార్లతోనే అన్నపూర్ణకు నీళ్లొచ్చినయి. అన్నపూర్ణలో పెట్టిన మోటార్లతో రంగనాయక సాగర్‌కు నీళ్లొచ్చినయి. రంగనాయక సాగర్ మోటార్లతో మిడ్ మానేరుకు నీళ్లొచ్చినయి. మిడ్ మానేర్ మోటార్లతో మల్లన్నసాగర్‌కు, అక్కడి మోటార్లతో కొండ పోచమ్మ సాగర్‌కు నీళ్లొచ్చినయి. ఇదంతా కాళేశ్వరంలో భాగంగానే.. వ్యవస్థ అంతా పనిచేయడం వల్లనే లక్షల ఎకరాల్లో పంట పండింది. కాళేశ్వరం కింద ఒక్క ఎకరా పారలేదు అంటడు సీఎం రేవంత్ రెడ్డి. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి అయితే, 50 వేల ఎకరాలు మాత్రమే సాగయింది అంటడు. ఇంకో కాంగ్రెస్ నాయకుడేమో లక్ష ఎకరాలే పారింది అంటడు. ఎవరి ఇష్టం వచ్చినట్లు– వారు, ఒక్కో నాయకుడు ఒక్కో లెక్క చెబుతడు. కాళేశ్వరం నీళ్లతో ఇప్పటి వరకు నేరుగా 98,570 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వల ద్వారా నింపిన 456 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 39,146 ఎకరాల కొత్త ఆయకట్టు–కు నీరందింది. కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2 మరియు నిజాంసాగర్ నీటితో నింపిన 2143 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 1 లక్షా 67 వేల కొత్త ఆయకట్టు– సాగయింది. ఎస్సారెస్పీ స్టేజీ 1, ఎస్సారెస్పీ స్టేజీ 2, నిజాంసాగర్ ప్రాజెక్టులకు కాళేశ్వరం నీరందించి 17 లక్షల 8 వేల ఎకరాల ఆయకట్టు–ను స్థిరీకరించడం జరిగింది. కాళేశ్వరం నీళ్లు కూడెల్లి వాగు, హల్దీ వాగుల ద్వారా 66 చెక్ డ్యాములతో మరో 20 వేల 576 ఎకరాలకు సాగునీరందిందని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్‌ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి



సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీ–ఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీ–ఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉ ప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత–చేవెళ్ల నీటి నిల్వ సామర్థం కేవలం 11 టీ–ఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థం 141 టీ–ఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు– కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో త–÷–టటె–డు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు– కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు– ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు– పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు– మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

## నేటినుంచి రెండ్రోజులు పాటు చేపమందు

మొదటిపేజీ తరువాయి..

పాటు ఈ మందును పంపిణీ చేసేందుకు భారీగా ఏర్పాట్లు- చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి యేటా బత్తిని కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిహెచ్ఎంసి, మత్స్యశాఖ, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖ ల అధికారులు సమన్వయంతో చేప మందు కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు- పూర్తిచేశారు. చేపమందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేప మందు కోసం లక్షలాది గా తరలివచ్చే అవకాశం ఉన్నందున లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. చేప మందు పంపిణీ కోసం లక్షన్నర చేప పిల్లలను అందుబాటులో ఉంచనున్నట్లు- మత్స్యశాఖ అధికారులు పేర్కొన్నారు.అయితే, ఐదు లక్షల మంది చేపమందు చేసుకునేందుకు రావచ్చని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు- చేస్తున్నట్లు- బత్తిన సోదరులు,అధికారవర్గాలు పేర్కొంటున్నారు.

# ఎన్నికల వ్యవస్థనే మార్చేశారు

మొదటిపేజీ తరువాయి..

బీజేపీ మాత్రమే 132 స్థానాలు దక్కించుకోవడం గమనార్హం. ఇది రాష్ట్ర చరిత్రలోనే బీజేపీకి అత్యుత్తమ ప్రదర్శన. మరోవైపు, కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), శరద్ పవార్‌కు చెందిన ఎన్సీపీ (ఎస్పీ)లతో కూడిన మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కేవలం 50 సీట్లకే పరిమితమైంది.ఈ ఫలితాలపై గతంలోనే తీవ్ర ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ.. తాజాగా తన వ్యాసంలో "ఎన్నికల కమిషనర్ల నియామక ప్యానెల్‌ను తారుమారు చేయడం, ఓటర్ జాబితాలో దొంగ ఓట్లను చేర్చడం, పోలింగ్ శాతాన్ని కృత్రిమంగా పెంచడం, బీజేపీకి అవసరమైన చోట్ల దొంగ ఓట్లను లక్ష్యంగా చేసుకోవడం, వివరణ సాక్ష్యాలను దాచిపెట్టడం" వంటి పద్ధతుల ద్వారా బీజేపీ ఎన్నికల్లో గెలిచిందని ఆరోపించారు. "ఇది చిన్నపాటి మోసం కాదు, మన జాతీయ సంస్థలను కైవసం చేసుకుని పారిశ్రామిక స్థాయిలో చేసిన రిగ్గింగ్" అని ఆయన పేర్కొన్నారు. 2023లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎన్నికల కమిషనర్ల నియామక చట్టాన్ని రాహుల్ తప్పుబట్టారు. ఈ చట్టం ద్వారా, కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుండి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ఆయన స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చారని, ఇది కార్యనిర్వాహక వర్గానికి అనుకూలంగా ఉందని ఆయన వాదించారు. "ముఖ్యమైన సంస్థలో తటస్థ మధ్యవర్తిని ఎందుకు తొలగిస్తారని ప్రశ్నించుకుంటే సమాధానం దొరుకుతుంది," అని రాహుల్ రాశారు.అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. బీజేపీ ప్రతినిధి తుహిన్ సిన్హా మాట్లాడుతూ, "రాహుల్ గాంధీ దేశంలోని రాజ్యాంగ సంస్థలను కించపరుస్తున్నారు. ఈ సమస్యలపై ఎన్నికల సంఘం ఇప్పటికే వివరంగా స్పందించింది" అని తెలిపారు. తమ పనితీరు స్వతంత్రంగా ఉంటుందని, రాజ్యాంగబద్ధమైన చట్టాలకు కట్టుబడి ఉంటామని ఎన్నికల సంఘం గతంలో పలుమార్లు స్పష్టం చేసింది. ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్ఠను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది.

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ-వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

మొదటిపేజీ తరువాయి..

చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు- చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్ మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు-, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు-, ఫ్లాట్లు- కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.

## మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నకారు

ఇద్దరు వ్యక్తులు స్పాట్‌లోనే మృతి

హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..సైనిక్‌పురికి చెందిన వర్షిత్, కుంట్లూరుకు చెందిన భార్గవ్ యాదవ్, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, వైజాగ్‌కు చెందిన దినేష్ మిత్రులు. వీరు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనులు చేస్తున్నారు. శుక్రవారం ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్‌హౌస్‌లో విందు ఏర్పాటుచేసుకొని మరింత ఆహార పదార్థాల కోసం అర్ధరాత్రి సమయంలో నలుగురు ప్రయాణిస్తున్న కారు ఎదులాబాద్ నుండి మాదారం క్రాస్ వద్ద విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వర్షిత్, భార్గవ్ యాదవ్ అక్కడికక్కడే మృతి చెందగా కారు నడుపుతున్న ప్రవీణ్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నామోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు- సిఐ పరుశురాం తెలిపారు.

# తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ శ్రీరామరక్ష

మొదటిపేజీ తరువాయి..

దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టు-ను ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రి-టైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు- నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమిషన్ల కక్కుర్తితో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టు-కొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టు-కొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ- సంస్థ ఎన్‌డీఎస్ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి




పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మ-క్కై-÷-క నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్‌ఆర్‌ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటు-న్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు-చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని కేటీఆర్ అన్నారు.

## వచ్చే ఐదురోజులు వానలేవానలు

హైదరాబాద్,.జూన్7(సాక్ష్యం): రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు దంచికొడుతున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీ-రియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సగటు- సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.మంగళవారం నాడు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది.

# కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

మొదటిపేజీ తరువాయి..

అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని తుమ్మల స్పష్టం చేశారు.ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు.తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చామని.. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే కమిషన్ వేశారని పేర్కొన్నారు.కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ-.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు.

# నగరంలో కొత్తగా 65వేల ఆటోలకు అనుమతి

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసింది. నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్‌ఎంసీ, ఓఆర్‌ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేసింది. నగరంలో జనాభా అపారమైన పెరుగుదల కారణంగా ఆటో రిక్షా పర్మిట్లకు డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేసి వాటి ఇంజిన్ను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్‌ఆర్ పరిధిలో అనుమతించబడవు అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. డిమాండ్ కు తగ్గట్లుగా ప్రజా రవాణాను మెరుగు పరుస్తూనే నగర కాలుష్యాన్ని తగ్గించవచ్చు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.÷-రభుత్వ ఆదేశాలతో 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఓఆర్‌ఆర్ లోపల కొత్త ఆటోలకు పరిమిత సంఖ్యలో అనుమతిస్తూ రవాణాశాఖ ఆదేశాలు జారీ చేసిందని, ఈ మేరకు ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, ఎల్‌పీజీ ఆటోలకు అనుమతిస్తూ జీవో 263 విడుదల చేసినట్లు-గా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఓఆర్‌ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్, 10 వేల ఎల్‌పీజీ ఆటోలకు అనుమతిస్తున్నామని వివరించారు. 10 వేల సీఎన్‌జీ ఆటోలకు అనుమతిస్తున్నామని వెల్లడించారు. 25 వేల డీజిల్, పెట్రోల్ ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేయడానికి అనుమతిస్తు ఇస్తున్నట్లు-తెలిపారు. 25 వేల ఆటోలను ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, ఎల్‌పీజీలుగా మార్చడానికి అనుమతిచ్చామన్నారు.




MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179

**రిజిష్టర్డ్ కార్యాలయం:** IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
**కార్పొరేట్ కార్యాలయం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. **ఫోన్ నంబర్:** 022-66211000, **వెబ్‌సైట్:** www.manappuramhomefin.com

**డిమాండ్ నోటీసు**

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాలు మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1. | వెదిర రాజమణి వెదిర మనోహర్ బాబు /MLAP0109007785/ కరీంనగర్ | తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, గన్నేరువరం గ్రామం మరియు మండలం, పిన్: 505530. 3-25 నంబర్ గల ఇంటి స్థలం, 304 చదరపు అడుగుల విస్తీర్ణంలో టిన్ షెడ్ కలిగి ఉంది. మొత్తం 666.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఓపెన్ ల్యాండ్ ఉంది. తూర్పు- వెదిర కొమురయ్య మరియు వెదిర రాజయ్య యొక్క బహిరంగ భూమి, పడమర- వెదిర రాములు మరియు ఇతరుల ఇళ్ళు మరియు ఓపెన్ ప్లేస్, దక్షిణం- వెదిర ఎల్లవ్వ ఇల్లు మరియు ఓపెన్ ల్యాండ్, ఉత్తరం- వెదిర రాజమణి యొక్క సొంత మార్గం 6 ఫీట్. | 14-05-2025 | 19-05-2025 & రూ. 367279/- |
| 2. | కడెం జ్యోతి కడెం శ్రీనివాస్ మేడబోయిన సదానందం /NLAP0109012479/ కరీంనగర్ | కరీంనగర్‌లోని కోతిరాంపూర్ ప్రాంతంలో మరియు మరియు మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్, జిల్లా: కరీంనగర్, రాష్ట్రం: తెలంగాణ, పిన్: 505001. సర్వే నెం. 652/A కలిగిన హౌస్ బేరింగ్ నెం. 8-6-191/7 అడ్మెజరింగ్ 190.62 చదరపు గజాలు. తూర్పు- కె. మల్లయ్య ప్లాట్, వెస్ట్ - 20' వెడల్పాటి రోడ్, దక్షిణం - వెండర్ ల్యాండ్, ఉత్తరం - కె. శ్రీధర్ ప్లాట్ | 14-05-2025 | 19-05-2025 & రూ. 932838/- |
| 3. | అడ్ల అనూష అడ్ల శేఖర్ /MHL01090030949/ కరీంనగర్ | రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లి గ్రామం & జిపి వద్ద, పి.ఓ. తాడూరు, తెలంగాణ, పిన్: 505405. ఇంటి డోర్ నెం. 4-96/2 కలిగిన 165 చదరపు గజాల విస్తీర్ణంలోని మొత్తం భూభాగం. తూర్పు-16 అడుగుల వెడల్పు గల రోడ్డు మరియు పుష్పలత బహిరంగ స్థలం, పశ్చిమం - జిపి రోడ్డు, దక్షిణం-హౌ. నెం. 4-96/1 ఎడ్ల దుర్గయ్య S/o భూమయ్య, ఉత్తరం - ఇ. శంకరయ్య, తంగళ్లపల్లి దుర్గయ్య మరియు జోగు మౌనిక బహిరంగ స్థలం | 14-05-2025 | 19-05-2025 & రూ. 468775/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFN పైన వివరించిన తస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.
SARFAESI చట్టం యొక్క S- 13 (13) ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

**తేది:** 8 జూన్ 2025 | **ప్రదేశం:** తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ప్రధాన కార్యాలయం: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబై 400 051;
ఫోన్: 022 4241 0400 , 022 4060 3100; వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
బ్రాంచ్ ఆఫీస్: చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్., ఇం.నం. 7-1-615, ఫ్లాట్ నం.204, 205 (2వ అంతస్తు) & 118 (మొదటి అంతస్తు), రహమత్ కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క 8 (6) క్రింద అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**

| క్ర.సం | రుణగ్రహీతలు/గ్యారంటర్ల వివరాలు | |
|---|---|---|
| 1. | షేక్ నజీమా బేగం, W/o.షేక్ ఖాసీం. వయస్సు సుమారు 37 సంవత్సరాలు, వృత్తి: లైమోన్ కన్సల్టెంట్స్, R/o. ప్లాట్ నం: 14, శ్రీనివాసపురం కాలనీ, హస్తినాపురం, వనస్థలిపురం (మం॥) రంగారెడ్డి జిల్లా-500070, ఫోన్: 9948171275 | రుణగ్రహీత |
| 2. | షేక్.ఖాసిం సాబ్, S/o. షేక్ జన్సబ్ , వయస్సు సుమారు 41 సంవత్సరాలు, వృత్తి: లైమోన్ కన్సల్టెంట్స్, R/o. ప్లాట్ నెం: 14, శ్రీనివాస పురం కాలనీ, హస్తినాపురం, వనస్థలిపురం (మం॥) రంగారెడ్డి జిల్లా-500070 ఫోన్: 9948364344. | సహరుణగ్రహీత/ గ్యారంటర్ |
| 3. | బండారి అభిషేక్, S/o. చిన్న వెంకన్న , వయస్సు సుమారు 24 సంవత్సరాలు, వృత్తి: ఎలక్ట్రానిక్స్ వ్యాపారం, R/o. H నెం: 3-183, కుసుమవారి గూడెం, కేశవం, సూర్యాపేట, హైదరాబాద్- 508213, ఫోన్: 9553896131. | గ్యారంటర్ |

**విషయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి AMRPTTF2304260002 ఖాతాలో షేక్ నజీమా బేగం (రుణగ్రహీత)కి చెందిన ఆస్తిని అమ్మడం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అమీర్‌పేట్ - బ్రాంచ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ **23.07.2024** తేదీన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసును జారీ చేశారు, అందులో నిర్దేశించిన వ్యవధిలోపు **రూ. 36,00,950/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల తొమ్మిది వందల మరియు యాభై మాత్రమే)** చెల్లించాలని మిమ్మల్ని కోరడం జరిగింది. నిర్ణీత వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద స్థిరాస్తులను **09.10.2024**న అధీకృత అధికారి **సింబాలిక్ పొజిషన్** చేసుకున్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలను మీకు విడిగా తెలియజేస్తారు.

అందువల్ల, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేసిన వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి చెల్లిస్తే, ఆస్తి అమ్మకానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

**ఆస్తి షెడ్యూల్: (ఆస్తి హోల్డర్ పేరు షేక్. నజీమా బేగం తనఖా డీడ్ తేదీ 20.04.2023 హయత్‌నగర్‌లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఫైల్‌లో డాక్యుమెంట్ నెం.2385/2023గా నమోదు చేయబడింది.**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్: హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్ మునిసిపాలిటీ కింద, కుంట్లూర్ గ్రామంలో సర్వే నెం.7, 8, 12 మరియు 13లో 200 చదరపు గజాల విస్తీర్ణం లేదా 167 చదరపు మీటర్లకు సమానమైన ప్లాట్ నెం.18ని కలిగి ఉన్న ఓపెన్ ల్యాండ్ యొక్క భాగం మరియు పార్శిల్, మరియు సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం.19, దక్షిణం: ప్లాట్ నెం.17, తూర్పు: ప్లాట్ నెం.27, పశ్చిమం: ప్రతిపాదిత రహదారి.

**గమనిక: చెన్నైలోని NCLT ఆదేశం ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తో విలీనం చేసినట్లు తెలియజేయబడింది. తదనంతరం 30-11-2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా సర్టిఫికెట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ ద్వారా "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు 30.11.2022 నుండి అమలులోకి వచ్చేలా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడింది."**

ప్రదేశం: అమీర్‌పేట్
తేది: 27-05-2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ప్రధాన కార్యాలయం: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబై 400 051;
ఫోన్: 022 4241 0400 , 022 4060 3100; వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
బ్రాంచ్ ఆఫీస్: చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్., ఇం.నం. 7-1-615, ఫ్లాట్ నం.204, 205 (2వ అంతస్తు) & 118 (మొదటి అంతస్తు), రహమత్ కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క 8 (6) క్రింద అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**

| క్ర.సం | రుణగ్రహీతలు/గ్యారంటర్ల వివరాలు | |
|---|---|---|
| 1. | తాళ్లపల్లి రవిచంద్ర, S/o. తాళ్లపల్లి మల్లయ్య, వయస్సు సుమారు 47 సంవత్సరాలు, వృత్తి: చేతన్ డెవలపర్స్ బిజినెస్, R/o. ఇంటి నం: 2-3-676/2/TR/304, ఫ్లాట్ నెం: 304, తులిప్ రెసిడెన్సీ, చాణక్యపురి క్రాస్ రోడ్, నాగోల్, హైదరాబాద్ - 500068, ఫోన్ నెం: 9966922259. | రుణగ్రహీత |
| 2. | టి.శ్రీలత, W/o. టి. రవిచంద్ర, వయస్సు సుమారు 38 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, R/o.ఇంటి నం: 2-3-676/2/TR/304, ఫ్లాట్ నెం: 304, తులిప్ రెసిడెన్సీ, చాణక్యపురి క్రాస్ రోడ్, నాగోల్, హైదరాబాద్ - 500068, ఫోన్ నెం: 9160367999. | సహరుణగ్రహీత/ గ్యారంటర్ |
| 3. | కర్నాటి శ్రీనివాసరావు, S/o. కె. వెంకటేశ్వర్లు, వయస్సు: సుమారు 54 సంవత్సరాలు, వృత్తి: రియల్ ఎస్టేట్ వ్యాపారం, R/o. ఇంటి నం: ప్లాట్ నెం: 50, 51, ఫ్లాట్ నెం: 301, విజయ్ శ్రీనివాసం అపార్ట్‌మెంట్, అల్కాపురి కాలనీ, రోడ్ నెం.15, సరూర్‌నగర్, కె.వి.రంగా రెడ్డి జిల్లా -500035, ఫోన్ నెం: 9885673638. | గ్యారంటర్ |

**విషయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి AMRPTTF2203290004 ఖాతాలో తాళ్లపల్లి రవిచంద్ర (రుణగ్రహీత)కి చెందిన ఆస్తిని అమ్మడం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అమీర్‌పేట్ - బ్రాంచ్,** సెక్యూర్డ్ క్రెడిటార్ **21.09.2024** తేదీన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసును జారీ చేశారు, అందులో నిర్దేశించిన వ్యవధిలోపు **రూ. 43,95,880/-(రూపాయలు నలభై మూడు లక్షల తొంభై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై మాత్రమే)** చెల్లించాలని మిమ్మల్ని కోరడం జరిగింది. నిర్ణీత వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద స్థిరాస్తులను **07.01.2025**న అధీకృత అధికారి **సింబాలిక్ పొజిషన్** చేసుకున్నారు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలను మీకు విడిగా తెలియజేస్తారు.

అందువల్ల, మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేసిన వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి చెల్లిస్తే, ఆస్తి అమ్మకానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8)లో నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

**ఆస్తి షెడ్యూల్: (ఆస్తి హోల్డర్ పేరు టి.శ్రీలత, తనఖా డీడ్ తేదీ 30.03.2022 సబ్-రిజిస్ట్రార్ (యాదగిరిగుట్ట) కార్యాలయం ఫైల్‌లో డాక్యుమెంట్ నెం.6822/2022గా నమోదు చేయబడింది.**

నల్గొండ జిల్లా, యాదగిరిగుట్ట మండలం, వనగపల్లి గ్రామంలోని స్వర్ణ హైవే గార్డెన్స్ వద్ద ఉన్న సర్వే నం.116/^A; 116/^B మరియు 407/^A లోని ఓపెన్ ప్లాట్ నెం.529లో 200 చదరపు గజాలు; ప్లాట్ నెం.530లో 150 చదరపు గజాలు; ప్లాట్ నెం.531లో 182 చదరపు గజాలు; ప్లాట్ నెం.532లో 269 చదరపు గజాలు; ప్లాట్ నెం.533లో 200 చదరపు గజాలు; మొత్తం విస్తీర్ణం 1001 చదరపు గజాలు (నివాస ప్రాంతం) కలిగి ఉంది. సరిహద్దుగా **ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం.528 & 534, **తూర్పు:** 33'అడుగుల వెడల్పు గల రోడ్డు, **పశ్చిమం:** 33'అడుగుల వెడల్పు గల రోడ్డు.

**గమనిక: చెన్నైలోని NCLT ఆదేశం ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తో విలీనం చేసినట్లు తెలియజేయబడింది. తదనంతరం 30-11-2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా సర్టిఫికెట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ ద్వారా "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు 30.11.2022 నుండి అమలులోకి వచ్చేలా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడింది."**

ప్రదేశం: అమీర్‌పేట్
తేది: 27-05-2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఉదయం ఖాళీ కడుపుతో ఈ 10 ఫుడ్స్ అస్సలే తీసుకోవద్దు



ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో కొన్ని పదార్థాలు తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి ఇబ్బందులు వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల వాటిని తినకుండా ఉండడమే ఉత్తమమని చెబుతున్నారు. ఆ పదార్థాలేంటో ఇప్పుడు చూద్దాం!

ఆయిల్‌లో డీఫ్ ఫ్రై చేసిన పదార్థాలను ఉదయాన్నే తీసుకోవద్దని సూచిస్తున్నారు. దీని వల్ల నీళ్లు ఎక్కువగా తాగాల్సి పరిస్థితి వస్తుందట. ఇంకా అజీర్తి, పొట్ట ఉబ్బరం, ఇబ్బంది పెడతాయట.నిల్వ పచ్చళ్లు కూడా పరగడపున తినకపోవడమే మంచిదని చెబుతున్నారు. పచ్చళ్లలో ఉప్పు, నూనె, కారం ఎక్కువగా ఉంటాయి. ఇవి అజీర్తి, గ్యాస్ కలిగిస్తాయి కాబట్టి టిఫిన్ లో నిల్వ పచ్చళ్లు తినకపోవడమే మంచిదంటున్నారు.కారం, ఉప్పు, మసాలాలు ఎక్కువగా ఉన్న ఫుడ్ ఖాళీ పొట్టతో తింటే ఇబ్బందిగా ఉంటుందని చెబుతున్నారు. గుండెల్లో మంట ఇబ్బంది పెడుతుందట.ఈ జాబితాలో నిమ్మజాతి పండ్లు కూడా ఉన్నాయి. సిట్రస్ ఫ్రూట్స్ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వాటిని పరగడుపున తింటే గ్యాస్ సమస్య వస్తుందట. అందువల్ల నిమ్మ, నారింజ వంటివి ఖాళీ పొట్టతో తీసుకోవద్దని సూచిస్తున్నారు.ఉదయం లేవగానే మెజారిటీ జనాలకు కడుపులో కాఫీ, టీ పడాల్సిందే. అయితే ఏదైనా తిన్న తర్వాతనే అవి తాగాలని సూచిస్తున్నారు. ఏమీ తినకుండా తీసుకుంటే ఎసిడిటీ ఇబ్బంది పెడుతుందట.కార్బొనేటెడ్ డ్రింక్స్ (శీతల పానీయాలు) కూడా ఉదయాన్నే తీసుకోకూడదని చెబుతున్నారు. వీటిలోని కార్బొనేటెడ్ పొట్ట ఉబ్బరం కలిగిస్తుందని చెబుతున్నారు.ఇక స్వీట్స్ అనేవి అస్సలే తీసుకోవద్దని చెబుతున్నారు. పరగడుపున స్వీట్స్ తీసుకుంటే ఇన్సులిన్ స్థాయిలు వేగంగా పెరుగుతాయట. అంతేకాకుండా జీర్ణాశయంలోని ఎంజైమ్స్ బద్ధకంగా మారతాయట.ఉదయం పూట కొవ్వు పదార్థాలు కూడా తీసుకోకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. హార్డ్ ఛీజ్, ఫ్యాట్ ఎక్కువగా ఉండే పాల పదార్థాలు ఉదయాన్నే తీసుకోవడం వల్ల అజీర్తి కలుగుతుందట.ఖాళీ కడుపుతో ఐస్ క్రీమ్స్ కూడా తినకపోవడమే మంచిదట. ఇవి జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలిగిస్తాయని చెబుతున్నారు. ఇందులో కొవ్వుతోపాటు చక్కెర శాతం కూడా ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఇవి తింటే వికారంతోపాటు అజీర్తి సమస్యలు వస్తాయని చెబుతున్నారు.ఇక దానిమ్మ గింజలు కూడా పొద్దున్నే తీసుకోవద్దని అంటున్నారు. ఈ పండు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, పరగడుపున తీసుకోకూడదని చెబుతున్నారు. ఇందులో ఉండే యాసిడ్ జీర్ణవ్యవస్థకు చిరాకుపరుస్తుందని గుండెల్లో మంటకూడ కారణం అవుతుందని అంటున్నారు.

# మీలో ఈ లక్షణాలు ఉన్నాయా?



వీటిని నిర్లక్ష్యం చేస్తే కిడ్నీ వ్యాధుల ముప్పు ఎక్కువ!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే కిడ్నీల పనితీరు సరిగ్గా జరగాలని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరంలోని మలినాలను తొలగించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయని అంటున్నారు. ఇవి సమర్థంగా పనిచేయడం వల్ల అనేక దీర్ఘకాలిక సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుందని వెల్లడిస్తున్నారు. కానీ, ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, మూత్ర పిండాల వ్యాధులు వచ్చే ముందు కనిపించే లక్షణాలను గమనించి చికిత్స తీసుకుంటే తీవ్రం కాకముందే తప్పించుకోవచ్చని చెబుతున్నారు. మార్చి 13న ప్రపంచ కిడ్నీ డే నేపథ్యంలోనే ఆ లక్షణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

మూత్రంలో మార్పులు: కిడ్నీ వ్యాధులు వచ్చే ముందు మూత్రంలో మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. తరచూ మూత్రానికి వెళ్లడం, ముఖ్యంగా రాత్రి సమయంలో సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జన, మూత్రంలో నురగ, రక్తం పడడం, ఇంకా మూత్రం పోసే సమయంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయని వెల్లడిస్తున్నారు. శరీరంలోని మలినాలను మూత్రం ద్వారా కిడ్నీలు బయటకు పంపిస్తాయని.. అందుకే కిడ్నీలో తలెత్తే మార్పులను నిర్లక్ష్యం చేయవద్దని సూచిస్తున్నారు.

### మూత్రంలో రక్తం

వాపు : మూత్ర పిండాలు పనితీరు సరిగ్గా జరగని సమయంలో శరీరంలోని ద్రవాలు వివిధ భాగాల్లో పేరుకుపోతాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా వాపు సమస్య వస్తుందని చెబుతున్నారు. కాళ్లు, మడమలు, చేతులు, ముఖం, కళ్ల చూట్టూ వాపు కనిపిస్తుందని సూచిస్తున్నారు. ఈ సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.

అలసట : మీకు అలసటగా ఉందా? విశ్రాంతి తీసుకున్నా సరే తగ్గట్లేదా? అయితే, మూత్రపిండాల్లో సమస్యకు కారణమయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీల పనితీరు మందగించి రక్తంలోనే మలినాలు నిలిచి బలహీనంగా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఇంకా శరీరానికి ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల అనిమీయా ప్రమాదం ఉందని తెలిపారు. అందుకే తరచూగా నీరసం, అలసటగా అనిపిస్తే జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు.

### అలసట

చర్మ సమస్యలు : దురద, చర్మ సమస్యలు కూడా కిడ్నీ వ్యాధులకు ముందస్తు హెచ్చరికలని నిపుణులు అంటున్నారు. కిడ్నీల పనితీరు తగ్గినప్పుడు శరీరంలోని మలినాలు బయటకు కాకుండా రక్తంలో పేరుకుపోయి చర్మ సమస్యలు వస్తాయని తెలిపారు. దురద, పొడి చర్మం, ర్యాషెస్ లేకుండా భరించలేని దురద, చర్మంలో మార్పులు వస్తాయని వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా ఎలాంటి క్రీములు వాడినా ఫలితం లేకపోతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

### దురద

వికారం, వాంతులు : ఇవి కూడా మూత్ర పిండాల సమస్యకు లక్షణాలేనని నిపుణులు అంటున్నారు. శరీరంలోని మలినాలు రక్తంలో పేరుకుపోయి.. జీర్ణవ్యవస్థపైనా ప్రభావం చూపుతాయని తెలిపారు. ఫలితంగా కొంచెం తిన్నా కడుపు నిండిన భావన, నోటి నుంచి దుర్వాసన, ముఖ్యంగా ఉదయాన్నే వికారం, వాంతులు చేసుకుంటారని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే బరువు తగ్గడం, పోషకాహార లోపానికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.

### వికారం, వాంతులు

తిమ్మిర్లు : తరచూగా కండరాల్లో తిమ్మిర్లు ముఖ్యంగా కాళ్లలో రావడం కిడ్నీ వ్యాధులకు హెచ్చరిక అని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో క్యాల్షియం, ఫాస్ఫరస్, పొటాషియం లాంటి ముఖ్యమైన ఖనిజాలు తగ్గడం, ఎలక్ట్రోలైట్లు పనితీరు వల్ల ఈ సమస్య వస్తుందని వెల్లడిస్తున్నారు. డీ హైడ్రేషన్ కావడం వల్ల కూడా తిమ్మిర్లు వస్తాయని అంటున్నారు.

తిమ్మిర్లు

### వైద్యులను ఎప్పుడు సంప్రదించాలి?

అయితే, ఈ లక్షణాలుంటే కచ్చితంగా కిడ్నీ వ్యాధులు వచ్చినట్లు భావించవద్దని నిపుణులు చెబుతున్నారు. అలాగనీ నిర్లక్ష్యం చేయకూడదని అంటున్నారు. వీటిలో అనేక లక్షణాలు మీకు కనిపిస్తుంటే వైద్యులను సంప్రదించి సలహాలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు కిడ్నీ ఫంక్షన్ టెస్ట్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ లక్షణాలను గమనించి జాగ్రత్తపడడం వల్ల వ్యాధి తీవ్రం కాకముందే జాగ్రత్తపడవచ్చని సలహా ఇస్తున్నారు.



## గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా?

అన్నం, పాస్తా, బ్రెడ్ తరచూగా తింటున్నారా? ఈ అలవాట్లతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందట!

ఈ మధ్య కాలంలో చిన్న వయసులోనే చాలా మంది గుండె వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారమణని నిపుణులు అంటున్నారు. అందుకే గుండె ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామంతో పాటు ఒత్తిడిని తగ్గించుకోవాలని చెబుతున్నారు. ఇంకా వీటితో పాటు రోజూవారీ ఆహారంలో మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. అయితే, మనకు తెలియకుండా చేసే కొన్ని తప్పులు, అలవాట్లు వల్ల గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

సోడా ఎక్కువగా తాగడం: సోడా ఎక్కువగా ఉండే శీతల పానీయాలు తాగడం వల్ల గుండెకు హానీ చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందులో అధికంగా ఉండే చక్కెర గుండెపై తీవ్ర చెడు ప్రభావం చూపుతుందని వెల్లడిస్తున్నారు. ఇంకా తరచూగా తాగడం వల్ల బరువు, రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని వివరిస్తున్నారు. ఫలితంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువని తెలిపారు.

### గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు

ప్రాసెస్డ్ మాంసం తినడం : ప్రిజర్వేటివ్‌లు వాడి నిల్వ ఉంచిన మాంసం తినడం వల్ల గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. ఇంకా సోడియం, కొవ్వులు ఉపయోగించి ఫ్రిజ్‌లో పెట్టిన మాంసం వల్ల కూడా ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. ఇలా నిల్వ చేసిన మాంసం వల్ల శాచురేటెడ్ ఫ్యాట్స్, నైట్రేట్స్ శాతం పెరుగుతుందని.. ఫలితంగా గుండె ముప్పు ఎక్కువ అవుతుందని వివరిస్తున్నారు.

పాస్తా, బ్రెడ్, అన్నం ఎక్కువగా తినడం : మనలో చాలా మంది రోజూవారీ ఆహారంలో అన్నం, పాస్తా, బ్రెడ్ తీసుకుంటుంటారు. అయితే, ఇందులో అధికంగా ఉండే కార్భోహైడ్రేట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను, బరువును పెంచేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. వీటికి బదులుగా ఫైబర్ అధికంగా ఉండే తృణధాన్యాలు తీసుకోవడం వల్ల ఇవి అదుపులో ఉంటాయని సూచిస్తున్నారు.

గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు

చిప్స్ ఎక్కువగా తినడం : మనలో చాలా మందికి ముఖ్యంగా చిన్నారులు, యువత చిప్స్ ఇష్టంగా తింటారు. కానీ ఇందులో ఎక్కువగా ఉండే సోడియం, ట్రాన్స్ ఫ్యాట్ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఉప్పును ఎక్కువగా వాడడం వల్ల రక్తపోటు పెరిగి గుండెపై ఒత్తిడి పడుతుందని వివరిస్తున్నారు.

గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు

ఐస్‌క్రీములు తరచూగా తినడం : చక్కెర, శాచూరేటెడ్ ఫ్యాట్స్‌తో నిండి ఉన్న ఐస్ క్రీములు తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. తరచూగా ఐస్ క్రీములు తినడం వల్ల బరువు పెరగడానికి అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇంకా రక్తంలో చక్కెర, కొవ్వు స్థాయిలు పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు.

గుండె ఆరోగ్యం

నిలబడి ఆహారం తినడం : నిల్చొని ఆహారం తినడం హానీ చేసే అలవాటు కాకపోయినా.. జీర్ణక్రియపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణక్రియ మందగించడంతో పాటు ఎక్కువగా ఆహారం తీసుకుంటామని తెలిపారు. ఫలితంగా శరీరానికి అవసరమైన దాని కన్నా ఎక్కువగా తీసుకుని.. బరువు పెరుగుతారని వివరిస్తున్నారు.

త్వరగా, ఎక్కువగా తినడం : ఈ మధ్య కాలంలో చాలా మంది సమయం లేక త్వరగా తినేస్తున్నారు. ఇలా త్వరగా, ఎక్కువగా తినడం వల్ల గుండెకు హానీ చేస్తుందని నిపుణులు అంటున్నారు. వేగంగా తినడం వల్ల తెలియకుండానే ఎక్కువ ఆహారం తీసుకుంటారని.. ఫలితంగా ఊబకాయం బారిన పడతారని తెలిపారు. దీంతో గుండె వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

# బీపీ, షుగర్ ఉన్నవాళ్లు మందు తాగొచ్చా?



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా మెజార్టీ జనాలు డయాబెటిస్ బాధితులే. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయితే నిత్యం మందులు వాడాల్సిందే. అంతేకాకుండా తినే ఆహారం విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలోనే మధుమేహులు మద్యం తాగొచ్చా? తాగితే ఏం జరుగుతుంది? అనే సందేహాలు వస్తుంటాయి. మరి దీనికి నిపుణుల సమాధానం ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.ఈ రోజుల్లో చాలా మందికి మద్యం తాగే అలవాటు ఉంది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయమేమిటంటే మందు తాగడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువని, ఇక మధుమేహం ఉన్నవారు ఆల్కహాల్ తాగితే మరికొన్ని అనారోగ్య సమస్యలు వచ్చే ఛాన్స్ ఉంటుందంటున్నారు. అసలు డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు మద్యం తాగకపోవడమే మంచిదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎస్ మనోహర్ అంటున్నారు. డయాబెటిస్‌కు మద్యం తోడైతే అగ్నికి ఆజ్యం పోసినట్లే అని వివరిస్తున్నారు. ఎందుకంటే మధుమేహులకు సహజంగానే నాడులు దెబ్బతినే ముప్పు ఎక్కువని, దీనికి తోడు డ్రింక్ చేయడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని అంటున్నారు. ఎంత ఎక్కువకాలం నుంచి డయాబెటిస్‌తో బాధపడుతుంటే అంత ఎక్కువగా నాడులు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.దీని కారణంగానే చాలా మంది కాళ్లు చేతుల తిమ్మిర్లు, మంట పెట్టటం, సూదులతో పొడిచినట్టు అనిపించటం వంటి సమస్యలతో ఇబ్బందులుపడతారని అంటున్నారు. ఇక దీనికి మద్యం కూడా తోడైతే సమస్య మరింత తీవ్రమవుతుందని, ఇంకాస్త త్వరగా నాడులు దెబ్బతినే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఈ కారణంగా కాళ్లు మొద్దుబారి, పుండ్లు పడొచ్చని, ఒకవేళ పుండ్లు మానకపోతే వేళ్లు, పాదాలు, కాళ్లు తొలగించాల్సి రావొచ్చని అంటున్నారు. ఇవేకాకుండా ఇంకొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

సాధారణంగానే షుగర్ ఉన్నవారిలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండవు. అదే వారు ఆల్కహాల్ సేవించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలలో చాలా మార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా మద్యం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది హైపోగ్లైసీమియాకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా తక్కువగా ఉండే పరిస్థితిని హైపోగ్లైసీమియా అంటారు. చెమటలు పట్టడం, వణుకు, ఆకలి, బలహీనత, మూర్ఛ వంటివి దీని లక్షణాలు. ఇక దీనిని నియంత్రించకుండా వదిలేస్తే ఆకస్మిక మరణానికి దారితీయవచ్చంటున్నారు నిపుణులు.కాబట్టి డయాబెటిక్ రోగులు వీలైనంత వరకు మద్యానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఎప్పుడైనా మద్యం తాగాల్సి వస్తే విధిగా భోజనం చేసి, ఆ తర్వాత మాత్రలు వేసుకోవాలని సూచిస్తున్నారు. మద్యం తాగాక భోజనం చేయకపోతే మందులు వేసుకోవద్దని అంటున్నారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మనోహర్ చెబుతున్నారు.

# నడుము నొప్పి ఉంటే కిడ్నీలో రాళ్లు ఉన్నట్లేనా?

ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీలో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, ప్రారంభ దశలోనే దీనిని గుర్తించడం ద్వారా సులభంగా సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కానీ, చాలా మందికి అసలు కిడ్నీలో రాళ్లు ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలియక సమయాన్ని వృథా చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే అసలు కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి? దీని లక్షణాలు ఏంటి? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.

కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి: మూత్ర పిండాల్లో రాళ్లు కాల్షియం అక్సినేట్, కాల్షియం ఫాస్పేట్ రెండు రకాలుగా ఉంటాయి. మూత్రంలో ఘన పదార్థాలైన సోడియం, పొటాషియం, యూరిక్ యాసిడ్, కాల్షియంతో పాటు రకరకాల పదార్థాలు ఉంటాయి. ఈ ఘన పదార్థాలు మూత్రంలో కరగకుండా ఉంటే అవి చిన్న చిన్న గుళికలుగా మారుతాయని నిపుణులు తెలిపారు. ఇలా మూత్రంలోని కొన్ని రసాయనాలు బయటకు వెళ్లకుండా లోపలే పేరుకుపోవటం వల్ల తలెత్తే స్ఫటికాలు కిడ్నీలో రాళ్లకు దారితీస్తాయని వివరిస్తున్నారు.

మూత్ర పిండాలు

కిడ్నీలో రాళ్లు ఉంటే కనిపించే లక్షణాలు ఇవే: నడుమునొప్పి, కడుపునొప్పి: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడే వారిలో ఎక్కువగా నడుమునొప్పి, కడుపునొప్పి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రనాళంలో రాయి అటుఇటు కదిలిన్నప్పుడు నొప్పి వస్తుందని తెలిపారు. ఇంకా రాయి మూత్రనాళంలో అడ్డుపడి కిడ్నీపై ఒత్తిడి పెంచుతుందని.. ఫలితంగా కిడ్నీ నొప్పి అకస్మాత్తుగా వస్తుందని వివరిస్తున్నారు. కిడ్నీలో పెద్ద రాళ్లు ఉంటే నొప్పి ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

కడుపు నొప్పి : మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట: కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్ర విసర్జన సమయంలో విపరీతమైన నొప్పి లేదా మంటగా ఉంటుందని తెలిపారు. రాయి మూత్రాశయం, బ్లాడర్ మధ్యలో ఉన్నప్పుడు ఈ నొప్పి వస్తుందని అంటున్నారు. ఒకవేళ కిడ్నీలో రాళ్ల సమస్యను గుర్తించకపోతే అని యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్కు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీకు ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట

తరచుగా బాత్రూమ్కు వెళ్లడం: కిడ్నీలో రాళ్లు ఉన్న వారు తరచూగా మూత్ర విసర్జన చేస్తారని నిపుణులు చెబుతున్నారు. సాధారణ వ్యక్తులతో పోలిస్తే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారని.. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఈ లక్షణం కనిపిస్తుందని వివరిస్తున్నారు.

మూత్రంలో రక్తం: ఇంకా కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారిలో మూత్రంలో రక్తం కనిపిస్తుందని నిపుణులు అంటున్నారు. రక్తం ఎరుపు, గులాబీ లేదా గోధుమ రంగులో ఉంటుందని.. ఒక్కోసారి రక్తంలో కణాలు, మైక్రోస్కోప్ లేకుండా చూడలేనంత చిన్నవిగా ఉంటాయని తెలిపారు. దీన్ని 'మైక్రోస్కోపిక్ హెమటూరియా' అంటారని చెబుతున్నారు.

మూత్రంలో రక్తం మూత్రం దుర్వాసన: సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వ్యక్తుల్లో మూత్రం వాసన రాదని.. కానీ, కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్రం నురుగుతో పాటు దుర్వాసన వస్తుందని అంటున్నారు. ఇంకా యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడూ కూడా మూత్రం ఇలానే వస్తుందని చెబుతున్నారు. బ్యాక్టీరియా కారణంగా యూరిన్ దుర్వాసన వస్తుందని వివరిస్తున్నారు.

కొద్దిగా మూత్ర విసర్జన చేయడం: ముఖ్యంగా మూత్రం పోసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని నిపుణులు అంటున్నారు. మూత్రపిండాల్లో కొన్నిసార్లు పెద్ద రాళ్లు మూత్ర నాళంలో చిక్కుకుపోతాయని.. దీని వల్ల మూత్ర విసర్జన సాఫీగా జరగదని చెబుతున్నారు. ఇంకా మూత్ర ప్రవాహాన్ని రాళ్లు అడ్డుకుంటాయని.. ఫలితంగా వాష్రూమ్కు వెళ్లిన ప్రతి సారీ కొద్ది మొత్తంలో మూత్రం వస్తుందని వివరిస్తున్నారు.

మూత్ర పిండాలు



వికారం, వాంతులు: మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి వికారం, వాంతుల లక్షణాలు సాధారణంగా కనిపిస్తుంటాయని నిపుణులు అంటున్నారు. దీని వల్ల నొప్పి కూడా ఎక్కువగా బాధ పెడుతుంటుందని వివరిస్తున్నారు.

చలి జ్వరం: ఇంకా మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో చలి జ్వరం లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. ఎందుకంటే కిడ్నీలో ఉండే రాళ్లు మూత్ర నాళాన్ని అడ్డుగా ఏర్పడి మూత్రం బయటకి విసర్జితం కాకుండా చేస్తుందని తెలిపారు. ఇలా రాళ్లు అడ్డుపడటం వల్ల మూత్రం తిరిగి కిడ్నీలోకి చేరి ఇన్ఫెక్షన్కి దారి తీసి.. ఇన్ఫెక్షన్ వల్ల చలి జ్వరం వస్తుందని వివరిస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ డివిజన్ జూన్ 07 (సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం దుబ్బ తండ గ్రామానికి చెందిన మాలోత్ సైదా నాయక్, కుమారుడు ఈగన్,రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్ లతో కలిసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజమ్మ కుమారుడు గిరిబాబు, మాజీ ఎంపిటిసి బాలు నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీరాంబాబు,బ్రహ్మానందంరెడ్డి, వినోద్ నాయక్, నాయకులు చిన్న నాయక్, యువ నాయకుడు దేవా నాయక్,సేవా నాయక్, వెంకటేష్ నాయక్, అశోక్ నాయక్,రాజు నాయక్,సాయి నాయక్,ప్రవీణ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ బాడీ తీర్మానం మేరకే క్లబ్ కొత్త భవనం బహిరంగ వేలం

– చట్టపరిధికి లోబడే క్లబ్ భవనం అమ్మకం క్లబ్ కార్యకలాపాలు



కోదాడ జూన్ 7 (సాక్ష్యం) జనరల్ బాడీ తీర్మానం మేరకే పబ్లిక్ క్లబ్ కొత్త భవనం బహిరంగ వేలం నిర్ణయం తీసుకున్నామని కోదాడ పబ్లిక్ క్లబ్ కార్యదర్శి బొల్లు రాంబాబు అన్నారు. శనివారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవనం బహిరంగ వేలం పై కొందరు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అని వారి ఆరోపణలు ఖండించారు. భవనం అమ్మకానికి సంబంధించి అన్ని సామాజిక వర్గాలతో కూడిన కమిటీని వేయడం జరిగిందన్నారు. ఒక సామాజిక వర్గం వారికి భవనం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందనేది అవాస్తవం అని బహిరంగ వేలంలో ఎవరు ఎక్కువ చెల్లిస్తే నిబంధనల ప్రకారం కమిటీ వారికి అప్పగిస్తుంది అన్నారు. చట్ట పరిధికి లోబడి క్లబ్ భవనం అమ్మకం కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. క్లబ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు అమెరికాలో ఉన్న వారి సంప్రదింపులతోనే బహిరంగ వేలం ప్రక్రియ జరుగుతుంది అన్నారు. పాలకవర్గం అమ్మకం కమిటీల నిర్ణయం మేరకు నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. బహిరంగ వేలంలో నిబంధనల ప్రకారం ఎవరైనా పాల్గొనవచ్చు అన్నారు. జాయింట్ సెక్రటరీ చింతలపాటి శేఖర్, కార్యవర్గ సభ్యులు గుండపునేని వేణు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ నిండు ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ హోంగార్డు

– అభినందించిన డిఎస్పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ డివిజన్ జూన్ 07 (సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో 07-06-2025న ఉదయం 8.30గం.ల సమయం లో మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు, మిర్యాలగూడ రైల్వే ట్రాక్ పై ఒక మహిళ ఆత్మహత్య చేసుకుంటున్నట్లు డయల్ 100 కాల్ లో సమాచారం రాగా, డయల్ 100 డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పి. ధనంజయ మరియు హోం గార్డ్ నాగరాజులు వెంటనే మిర్యాలగూడ లోని రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి అట్టి మహిళను సురక్షితంగా కాపాడి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి సిఐ సోమనరసయ్య వద్ద కౌన్సిలింగ్ ఇప్పించి వారి బంధువులకు అప్ప జెప్పడం జరిగినదని తెలిపారు. సమాచారం వచ్చిన వెంటనే త్వరగా స్పందించి ఒక మహిళ యొక్క నిండు ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్స్ ను హోంగార్డు ను మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అభినందించారని సిఐ సోమ నరసయ్య తెలిపారు.

### భారతీయ జనతా పార్టీ

## నేరేడుగొమ్ము మండల కార్యవర్గ సమావేశం



దేవరకొండ: నేరేడు గొమ్ము: జూన్ 7 (సాక్ష్యం) నేరడు గోమ్ము మండలం తిమ్మాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ వ్యక్తుల కన్నా దేశం గొప్పది అని చెప్పే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీ దేశంలో మరేది లేదన్నారు... దేశభద్రతా, దేశ ప్రజల రక్షణ విషయంలో ప్రధానమంత్రి మోడీ ఎక్కడ రాజీ పడడం లేదు... కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయుధాలను దిగుమతి చేసుకున్న దేశం నేడు ఆయుధాలను ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది.. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరిగి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు... ప్రతి సంవత్సరం రైతులకు మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచుతుంది... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాల్లో విఫలమైంది.. 6 గ్యారంటీల అమలను కాంగ్రెస్ మరిచిపోయింది.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం ఇస్తాం అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్యాయం భారతీయ జనతా పార్టీ మాత్రమే అని పార్లమెంట్ ఎన్నికలతో రుజువైంది.. వచ్చే ఎన్నికలలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేరేడుగొమ్ము మండల అధ్యక్షులు. నాగిళ్ల ఆంజనేయులు .బీజేపీ నేరేడుగోమ్ము మండల ప్రధాన కార్యదర్శి టేకులపల్లి సైదులు ఉపాధ్యక్షులు సిమర్ల ఆంజనేయులు మండల నాయకులు గంట లింగయ్య . బోడ రాకేష్ కుమార్ యాదవ్. కుంభం వెంకటేష్ బొలనపల్లి శ్రీశైల%శీ% కుంభం వినయ్ గంట అంజి, రమేష్, యాదయ్య, శ్రీనివాస్, శివ, నిఖిల్,తదితరులు పాల్గొన్నారు

## జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెలక్షన్స్



మిర్యాలగూడ డివిజన్ జూన్ 07 (సాక్ష్యం న్యూస్) ఉమ్మడి నల్గొండ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది ఇట్టి సెలక్షన్స్ లో అండర్ 17 క్యాటగిరి గర్ల్స్ అండ్ బాయ్స్ పాల్గొనడం జరిగింది ఈ సెలక్షన్స్ లో ఉత్తీర్ణులైన బాక్సింగ్ ప్లేయర్స్ నిజాంబాద్ లోజరగబోయేటటువంటి రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో పాల్గొనడం జరుగుతున్నది. గోకుల్. ఏ,గౌతమ్ బీ,వంశీ ఈ. గుణాకర్ ఎస్, హనీష్ టి, మనీ సింహారెడ్డి జీ హర్ష గర్ల్స్ విభాగంలో ఏ, నిహారిక సెలెక్ట్ అయ్యారు ఇట్టి సెలక్షన్స్ లో జిల్లా సెక్రెటరీ ఈ రవీందర్ గౌడ్ ఎన్. గణేష్ నరేష్ శ్రీ చరణ్ సిద్దికలి తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో బక్రీద్ వేడుకలు



కోదాడ జూన్ 7 (సాక్ష్యం) కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఇస్లాం మతస్తులు ఈద్గా వద్ద భక్తి శ్రద్ధలతో ఈదుల్ అజా బక్రీద్ పండుగను జరుపుకున్నారు. ఈద్గాలో మౌలానా మొహమ్మద్ హలీం షరీఫ్ మౌలానా మహమ్మద్ రఫీక్ ఆచార సంప్రదాయాలను ఖురాన్ గ్రంథంలోని విషయాలను వివరించారు. ఇస్లాం మతస్తులు భక్తిశ్రద్ధలతో దువా చేసినారు. కోదాడ ఎంఈఓ మహమ్మద్ సలీం షరీఫ్ మహమ్మద్ హసన్ అలీ మహమ్మద్ జాన్ షరీఫ్ మొహమ్మద్ బహుద్దిన్ మహమ్మద్ శంషాద్దీన్ రఫీ జానీ మహబూబ్ అలీ, ఇస్లాం మతస్తులు పాల్గొన్నారు.

### ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

## తెలిపిన డివైఎఫ్ఐ అధ్యక్షులు ఎండి ఖయ్యూం



త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు ప్రాతినిధ్యం వహించి, మత, సామాజిక ఐక్యతను పెంపొందించేదే బక్రీద్ పండుగ అని డివైఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎండి ఖయ్యూం అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఈద్గాలో వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ అనేది త్యాగానికి, సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు. మానవత్వాన్ని, సహాయ సహకారాన్ని నేర్పే పండుగ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

### శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి

## (బొడ్రాయి) ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి





సాక్ష్యం 07.06.25 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి (బొడ్రాయి) ఉత్సవాల్లో వలిగొండ స్వగ్రామమైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి-కిరణ్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి- కిరణ్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ పరమేశ్వరి (బొడ్రాయి)కి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే పండుగలు ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకువస్తాయని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి దయ ప్రజలందరిపై ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని త్వరలో వారికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని, రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించడం జరిగిందని కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి ,పబ్బు తుమ్మల యుగంధర్ రెడ్డి , ఉపేందర్ బోస్, పాలకూర వెంకటేశం ,కొండూరు సాయి కాసుల వెంకటేశం ,మైసొల్ల ప్రవీణ్ ,చిలుముల సత్తిరెడ్డి , బత్తిని సహదేవ్ ,బోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామ చంద్ర, శివాలయ, ఆంజనేయ విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే



దేవరకొండ: చందంపేట: జూన్ 7 (సాక్ష్యం) చందంపేట మండలంలోని తేల్దేవారి పల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర, శివాలయ, ఆంజనేయ స్వామి ధ్వజ స్తంభ, నాభిశిల, దేవాలయ విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. లిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ చెత్త తొలే ట్రాక్టర్లకు డోర్లు లేక రోడ్లంతా చిత్తమయమవుతున్నాయి

– చెత్తను గాలికి వదిలేసిన మున్సిపాలిటీ అధికారులు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు





మిర్యాలగూడ డివిజన్ జూన్ 07 (సాక్ష్యం న్యూస్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో రోజు కొన్ని టన్నుల చెత్తను పట్టణం నుండి డంపింగ్ యార్డ్ కు తోలుతున్నారు , డంపింగ్ యార్డ్ కు తోలు చెత్త వెనక డోర్లు లేని ట్రాక్టర్లు రక్షణ లేని విధంగా చెత్తని తరలిస్తున్నారు. ట్రాక్టర్లో చెత్త వేసిన తర్వాత ఆ చెత్త పైన పట్టా కట్టాల్సిన అవసరం ఉన్నదని మిర్యాలగూడ మెయిన్ రోడ్డు మీదిగా రోజు దాదాపు 100 టాక్టర్ల వరకు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ దగ్గరికి తీసుకుపోతారు కానీ డోర్ లేని టాక్టర్లలో చెత్త పోసుకొని పోతున్నారని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ గాలికి ఎగిరే ఆ చెత్త రోడ్డు వెంట పోయే ప్రయాణికులు ప్రజల పైన పడుతున్నది ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న చెప్పిన ఫలితం లేకుండా పోయింది మిర్యాలగూడ మున్సిపాలిటీలో ట్రాక్టర్లు టాటా ఏసీల ద్వారా ఈ చెత్తను తరలిస్తున్నారు ఈ చెత్తను తరలించే తరుణంలో కనీసం టక్కులో పోసిన తర్వాత పట్టా కట్టాల్సిన బాధ్యత లేకుండా పోయింది అధికారులు పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. లక్షల రూపాయలు పక్కదారి పడుతున్న మున్సిపాలిటీకి సంబంధించిన ట్రాక్టర్ మెయింటెనెన్స్ లో గాని టాటా ఏసీల మెయింటినెన్స్ లో గాని అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వచ్చిన లక్షల రూపాయలను పక్కదారి పట్టిస్తున్నారు కానీ రోజు మిర్యాలగూడ పట్టణం నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తోలే బండ్ల మెయింటెనెన్స్ మాత్రం పట్టించుకున్న పాపాన లేరని తక్షణమే మున్సిపాలిటీ అధికారులు ఈ సమస్యను పరిష్కరించకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు ప్రజలతో ధర్నా చేస్తామని ఆయన అన్నారు. దఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రెక్క మల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, రెమడాల బిక్షం, మాజీ సర్పంచ్ మాతంగి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ త్యాగం భక్తి విశ్వాసానికి ప్రతీక

– ఈద్గా చైర్మన్ బాబా షరీఫ్





చౌటుప్పల జూన్ 07 (సాక్ష్యం న్యూస్) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఘనంగా బక్రీద్ పండుగ బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రం లోని ఈద్గాలో ఈద్గా చైర్మన్ బాబా షరీఫ్ ఆధ్వర్యంలో ముస్లింలు నమాజు నిర్వహించారు. బక్రీద్ పండుగ త్యాగం, భక్తి ,విశ్వాసానికి, ప్రతీక అని, మొహమ్మద్ ప్రవక్తహా బోధించిన సమైక్యతను సోదర భావాన్ని అందరూ అనుసరించాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులందరికీ ఈద్గా చైర్మన్ బాబా షరీఫ్ ఈ సందర్భంగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిపారు. ఈ యొక్క కార్యక్రమంలో చోటా భాయ్, అన్ను భాయ్, అత్తర్ పాషా, శాదీఖాన చైర్మన్ కరీం, ఖలీల్, ఎండి ఖయ్యూం, ఎజాస్, ఇబ్రహీం, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారానే మెరుగైన వైద్య సేవలు

– సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం



మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 7 జూన్ చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆసుపత్రిలో వైద్య సేవలపై ఆరా తీసి సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల. పనితీరు, ఆస్పత్రి సిబ్బంది సమయపాలన సీసీటీవీ కెమెరాల ద్వారా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని అందరూ కూడా సమయపాలన పాటిస్తున్నారని కలెక్టర్ చెప్పారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మందుల నిల్వలు సరిపడా ఉంచుకోవాలని ఆసుపత్రిలో రోగులపట్ల సమన్వయంత వ్యవహరించి చికిత్సలు అందించాలన్నారు. మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని ,ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కూటమి పాలనలో ఆర్థికస్థితి ఆందోళనకరం

కాగ్ నివేదికలే ఇందుకు నిదర్శనం
వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్

అమరావతి,జూన్7(సాక్ష్యం): చంద్రబాబు కూటమి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారిందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని వైఎస్ జగన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా కాగ్ నివేదికలను బయటపెట్టారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారింది. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు అత్యధికంగా రూ.3,354 కోట్లు- ఉన్నట్లు-గా ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ, ఇది అబద్ధమని కాగ్ నివేదిక వాస్తవ లెక్కలను ప్రకటించింది. 2024 ఏప్రిల్‌తో పోల్చితే 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వ ఆదాయం ఏకంగా 24.20 శాతం తగ్గింది.ఈ వాస్తవాలను కాగ్ నివేదిక బయట పెట్టగానే ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించింది. ఏప్రిల్ విషయాలు చెప్పకుండా మే నెలలో జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో పెరుగుతాయంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది. సర్దుబాటు- కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన రూ.796 కోట్లు- తగ్గిందనీ, అందువలన జీఎస్టీ ఆదాయాలు తగ్గాయని ప్రకటించింది. నిజానికి సర్దుబాట్లన్నీ లెక్కించిన తర్వాతనే నికర జీఎస్టీని లెక్కగడతారు. కానీ, జీఎస్టీ ఆదాయాల గురించి కాగ్ నిజాలను వెలుగులోకి తేగానే దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలను చేస్తోంది. టీడీపీ ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయి. దాన్ని బట్టి చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉంది. గతేడాదితో పోల్చితే పన్ను ఆదాయాలు 12.21 శాతం తగ్గాయి. పన్నేతర ఆదాయాలు 22.01 శాతం తగ్గాయి. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మరింత ఆందోళన కలిగించే అంశం' అని చెప్పుకొచ్చారు.

## వేశ్యల రాజధాని అంటూ నిందలు వేస్తారా

అమరావతిపై ఇంతగా నిందలు వేయడమా
ఇలాంటి వ్యాఖ్యల ప్రసారంపై సాక్షిపై చర్యలు తీసుకోవాలి
భారతీరెడ్డి మీరు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తారా
ఆందోళనకు దిగిన అమరావతి మహిళలు,రైతులు

అమరావతి,జూన్7(సాక్ష్యం): తుళ్లూరులో రాజధాని రైతులు, మహిళలు ఆందోళనకు దిగారు. సాక్షి ఛానల్‌లో వైసీపీ నేతలు పని గట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విష ప్రచారంపై కార్యాచరణ కోసం శనివారం రైతులు, మహిళలు సమావేశమయ్యారు. అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు నోరుపారేసుకున్నారు. ఇటువంటి చర్చ పెట్టినందుకు కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యం మీద చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రైతులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. మరావతి రైతులు, మహిళలపై విషం చిమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. సెక్స్ వర్కర్లు, వేశ్యలు అని నీచంగా మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. 'మీరంతా వచ్చి ఇక్కడ నీచమైన పనులు చేసి వెళ్లారా. మీ ఇళ్లల్లో ఆడవాళు లేరా.. మిమ్మలను చెప్పుతో కొట్టాలి. మమ్మల్ని వేశ్యలు అంటారా, ఎయిడ్స్ కేంద్రాలు ఉన్నాయని అంటారా. గత ఐదేళ్లల్లో జగన్ చేసిన పాపాలకు 270 మంది రైతులు చనిపోయారు. ఆడవాళ్లను గౌరవించలేని వాడు అసలు మగాడే కాదు. భారతీ రెడ్డి ... మీ ఆయన్ను అదుపులో పెట్టు-కో.. నిన్ను తిట్టినప్పుడు మేమంతా తప్పు అని చెప్పాం. ఇప్పుడు మీ సాక్షిలో మమ్మల్ని తిట్టిస్తావా. ఈ కార్యక్రమంపై భారతీ రెడ్డి మాకు క్షమాపణ చెప్పాలి. మాధ్యమాల్లో నుంచి ఆ వీడియోను తొలగించాలి. 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే సాక్షి కార్యాలయాలను ముట్టడిస్తాం. ఇందులో భాగంగా తుళ్లూరు ఉద్యమ శిబిరం నుంచి పోలీస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆపై పోలీస్టేషన్‌లో కృష్ణంరాజు, సాక్షిపై ఫిర్యాదు చేశారు. రాజధాని ప్రాంత మహిళలను అవమానించిన వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజధాని మహిళలు మాట్లాడుతూ.. అ కృష్ణం రాజు అనే వాడిని అరెస్టు చేయాలి. లేదంటే వాడి ఇంటికి వెళ్లి చెప్పులతో కొడతాం. అమరావతి దేవతల రాజధాని కాదా. అసలు కృష్ణం రాజు అనే వాడు జర్నలిస్టా. నీ ఇంట్లో ఆడవాళ్లే నిన్ను చెప్పుతో కొట్టినా తప్పులేదు. సాక్షి డిబేట్‌లో ఇంత దారుణ వ్యాఖ్యలు చేస్తే భారతీ రెడ్డి స్పందించరా. నీవు మహిళగా ఈ ఘటనపై క్షమాపణ చెప్పాలి. నీ భర్తకు ఎలాగు సిగ్గు లేదు... నువ్వు అయినా మహిళగా స్పందించు. పోలీసులు కృష్ణంరాజుపై, కొమ్మినేనిపై చర్యలు తీసుకోవాలి. లేదంటే మళ్ళీ అమరావతి నుంచి మరో ఉద్యమం మొదలవుతుంది. జగన్ నీచ రాజకీయాలు మానుకో... లేదంటే నువ్వు, నీ భార్య రోడ్ల మీద తిరగలేరు' అంటూ రాజధాని మహిళలు వార్నింగ్ ఇచ్చారు.

## రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలు

రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది
రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేస్తాం: సజ్జల

అమరావతి,జూన్7(సాక్ష్యం): ఏపీలో వ్యవస్థలు గాడి తప్పాయి.. రాష్ట్రంలో జరుగుతోన్న క్రైమ్, ప్రస్తుత పరిస్థితినిప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్తాం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.. పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో వైసీపీ నేతలతో కలిసి పరామర్శించిన సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ఏర్పాటై ఏడాది అయ్యింది.
ఎన్నికలకుముందు మా పాలన డిఫరెంట్ గా ఉంటుందన్నారు. ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను ప్రైవేటు- ఆర్మీలా తయారు చేసి ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారు.. తప్పుడు కేసులు పెడుతున్నారు.. రోజూ పది తప్పుడు కేసులు పెడుతున్నారంటూ విమర్శించారు. అరాచక శక్తులు, గూండాలు చేసే పనులు వీళ్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆర్గనైజ్డ్ గా క్రైం చేస్తున్నారు. క్రిమినల్ గ్యాంగ్‌కు యూనిఫారం వేసినట్లుంది ఈ వ్యవహారం అంటూ సంచలన ఆరోపణలు చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇక, లక్ష్మీనారాయణ ఏ పార్టీ అన్నది కాదు.. కులాన్ని తీసుకొచ్చారు. అసలు డీఎస్పీకి సివిల్ మ్యాటర్ లో ఏం పని..? అని ప్రశ్నించారు.. ఫ్రెండ్లీ పోలీస్ మరిచి యాభై ఏళ్లక్రితం ఎమర్జెన్సీకి తీసుకెళున్నారని విమర్శించారు. రక్షించాల్సిన వారే అరాచక శక్తి అయితే ఎవరు ఏం చెయ్యగలరు..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. శాతవసహన కాలేజీని అర్ధరాత్రి కూలగొట్టాల్సిన అవసరం ఏంటి..? దీని వెనుక టీ-డీపీ నేత ఉన్నారన్న ఆయన.. సంఘవిద్రోహక శక్తుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. నిజాయితీ ఉన్న పోలీసులు లూప్ లైన్ లో ఉన్నారు. వ్యవస్థ గాడి తప్పింది.. అయినా, ఒక్కరిపై చర్యలు లేవు.. పోలీసులే పంచాయతి చేస్తారు... శిక్షలు కూడా వాళ్లే వేస్తారు అంటూ మండిపడ్డారు. మరణవాంగ్మూలం కంటే ఏది ఎక్కువ కాదు.. లక్ష్మీనారాయణ స్వయంగా పోలీసుల వేధింపుల గురించి చెప్పారు.. కృష్ణవేణి, సుధారాణిలను వేధించారు. ఆర్గనైజ్డ్ అరాచకానికి చట్టాన్ని కాపాడే పోలీసులను అడ్డం పెట్టు-కున్నారు.. ఇంత కన్నా దిగజారేది లేదు అంటూ ఫైర్ అయ్యారు సజ్జల.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు పరిస్థితి గమనించాలి.. అదుపుతప్పుతున్న వ్యవస్థలు రేపు మరింత డేంజర్ అవుతాయని హెచ్చరించారు. లక్ష్మీనారాయణ ఘటపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి.. తప్పులకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. తప్పుడు కేసులు, వేధింపులపై కోర్టులు, మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.. ఇక, ప్రధాని మోడీ, రాష్ట్రపతి దృష్టికి రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు తీసుకెళ్తాం అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు..

# వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దు

**ప్రజల్లోకి వెళ్లండి..కార్యక్రమాలు వివరించండి**

**ప్రతి ఒక్కరూ పనితీరు మెరుగు పర్చుకోవాల్సిందే**

**కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే లాగా వ్యవహరించాలి**

**ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా 12న ర్యాలీలు, విజయోత్సవాలు**

**పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్**

అమరావతి,జూన్7(సాక్ష్యం): కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. శనివారం తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ




ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో 2 వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదే రోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు.ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు. అయినా ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంతమంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని.. ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తామని.. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీ-లు, రాష్ట్ర కమిటీ-లను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు- సీఎం చంద్రబాబు తెలిపారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆలోచన. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనల్ని గెలిపించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తా.. తప్పు చేస్తే దూరం పెడతా. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తా. ఎవరు ఎంత అడ్డుపడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెల 12 లేదా 14 లోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం చంద్రబాబు తెలిపారు.

# రాష్ట్ర మహిళలను అవమానిస్తారా

**ఇంత దిగజారుడు రాతలతో పైశాచికానందమా**

**అమరావతి తల్లుల శాపం తగలక మానదు**

**జగన్ వెంటనే క్షమాపణలు చెప్పాలి**

**మంత్రి లోకేశ్ ట్వీట్**

అమరావతి,జూన్7(సాక్ష్యం): అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ తీవ్రంగా స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు.రాష్ట్ర మహిళలను



అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి ట్వీట్ చేశారు అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు.
కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు. అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు.
అమరావతి: అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్‌రెడ్డి గ్యాంగ్‌ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమని ఐటీ-, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్‌రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజని సీఎం చంద్రబాబు పదే పదే హెచ్చరించారని గుర్తు చేశారు. మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయరోగం నయం చేస్తాం. మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం. అమరావతిపై విషయం చిమ్మితే అది వెళ్లి తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుంది. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తాం' అని లోకేశ్ హెచ్చరించారు.

# పొగాకు రైతులను రోడ్డున పడేసిన కూటమి

**కొనుగోళ్లు లేక అల్లాడుతున్న రైతులు**

**పొగాకు రైతులకు అండగా 11న పొదిలికి జగన్**

**మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు**

అమరావతి,జూన్7(సాక్ష్యం): రాష్ట్రంలో పొగాకు పండించిన రైతుల గోడు వర్ణనాతీతంగా ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొనుగోలు చేసే వారు లేక పొగాకు రైతులు అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు- వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఈనెల 11న ప్రకాశం జిల్లా పొదిలికి మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వెడుతున్నారని వెల్లడించారు. ఒక్క పొగాకే కాకుండా రాష్ట్రంలో కోకో, మామిడి, మిర్చి ఇలా ఏ పంట చూసినా రైతుల కష్టాలను ఆదుకునే వారే కనిపించడం లేదని ధ్వజమెత్తారు. వ్యవసాయం దండుగ అనే రీతిలోనే సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అన్నారు. పొగాకు రైతుల కష్టాల గురించి తెలుసుకుని, వారికి అండగా ఉండేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్ పొదిలి వెడుతున్నారని ప్రకటించగానే, కూటమి ప్రభుత్వం స్పందించి హడావుడిగా పొగాకు కొనుగోళ్ళ విషయంలో చర్యలు తీసుకుంటు-న్నామని ప్రకటించి, చేతులు దులుపుకుంది. వర్షాల వల్ల వైఎస్ జగన్ ముందుగా ప్రకటించిన తేదీకి బదులుగా ఈ నెల 11వ తేదీన వెళ్ళేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయం తెలియగానే మళ్లీ మంత్రులు ప్రెస్‌మీట్ పెట్టి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటు-న్నామంటూ హామీలు గుప్పిస్తున్నారు. కేవలం మాటలకే తప్ప చేతల పరంగా ఎటు-వంటి చర్యలు కనిపించడం లేదని రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కూటమి




ప్రభుత్వం వందల కోట్ల రూపాయలతో కొత్త హెలికాప్టర్‌లను కొనుగోలు చేసేందుకు చూపే శ్రద్ధలో కనీసం రైతులను ఆదుకునేందుకు రూ.1000 కోట్లతో అయినా స్థిరీకరణ నిధిని ఏర్పాటు- చేయలేరా అని రైతులే ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో పొగాకు సాగు చేసిన రైతులు కొనుగోలు చేసేవారు లేక అల్లాడిపోతున్నారు. బర్లీ పొగాకును ప్రోత్సహించిన పలు కంపెనీలు తరువాత ఆ పొగాకును కొనుగోలు చేయకుండా మోసం చేస్తున్నా ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. రెండుమూడు బేళ్ళు కొనుగోలు చేసి, మిగిలిన దానిని వదిలిస్తుండటంతో రైతులు అన్యాయమైపోతున్నారు. మొత్తం ఏడు కంపెనీలు సిండికేట్‌గా మారి రేటు- పెరగకుండా రైతులను దగా చేస్తున్నాయి. ఈ రోజు రైతుల వద్ద మొత్తం 55 మెట్రిక్ టన్నుల పొగాకు నిల్వలు ఉంటే, ఇప్పటి వరకు కేవలం 25 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోళ్ళు చేశారు. మిగిలిన పొగాకును దాచుకునేందుకు కూడా అవకాశం లేకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి రూ.1.50 లక్షలు పెట్టు-బడులు పెట్టిన వారికి కనీసం పెట్టిన వ్యయం కూడా గిట్టు-బాటు- కావడం లేదు. తక్షణం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పొగాకు కొనుగోళ్ళు జరిపించాలి. గతంలో వైఎస్ జగన్ పాలనలో పొగాకు రైతులు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటే ఏకంగా రూ.100 కోట్లు- కేటాయించి కొనుగోళ్ళు చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. గతంలో ఈక్రాప్, ఇన్సూరెన్స్ కట్టించి, రైతులకు అండగా నిలిచారు. గతంలో ఒంగోలులో కందులు పండకపోతే ఈ-క్రాప్, ఇన్సూరెన్స్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.12000 పరిహారం అందింది. రాష్ట్రంలో రైతుల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతోంది. రాష్ట్రంలో కోకో రైతులు రూ.900 రేటు- కావాలంటే రూ.450 కొంటు-న్నారు. అదనగా రూ.50 కల్పిస్తామని చెప్పారే తప్ప అది కూడా కల్పించడం లేదు. గత ప్రభుత్వంలో రేటు- పడిపోయిన సందర్భంలో రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు- చేసి, అవసరమైతే మార్క్‌ఫెడ్‌తో కూడా కొనుగోళ్ళు చేయించి రైతులను ఆదుకున్నాం. మిర్చి రైతులను ఆదుకున్న పరిస్థితి కనిపించడం లేదు. అమ్మబోతే అడవి, ప్రజలు కొనబోతే కొరివిలా తయారైందన్నారు.
రాష్ట్రంలో దళారీ వ్యవస్థను పెంచిపోషిస్తున్నారు. మామిడి, కోకో, పొగాకు పంటలకు గిట్టు-బాటు-రేటు- కోసం ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోవడం లేదు. ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని, 24 గంటల్లో సొమ్ము రైతుకు చెల్లిస్తామని చెప్పారు. ఏప్రిల్ 6న ధాన్యం కొనుగోలు చేసి, నేటికీ చెల్లింపులు చేయలేదు. మంత్రి దుర్గేష్‌ను రైతులు నిలదీసిన విషయం వాస్తవం కాదా? సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏం చేస్తున్నారు? పదిలక్షల మెట్రిక్ టన్నులకు కానూ, 7 లక్షల మెట్రిక్ టన్నులకే పశ్చిమ గోదావరిజిల్లాలో కొనుగోలుకు అనుమతి ఇచ్చారు. మిగలిన ధాన్యంను ఎవరికి అమ్ముకోవాలి? తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలోనూ ధాన్యం రైతుల పరిస్థితి ఇలాగే ఉందని కారుమూరి అన్నారు. ఎండీయు వాహనాల వల్లే రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ వాహనాలను రద్దు చేసిన తరువాత కూడా అక్రమంగా బియ్యం రవాణా ఎలా జరుగుతోందో చెప్పాలన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పేర మోసం

**53 లక్షలు నొక్కేసిన ఏడుగురు సభ్యుల ముఠా కాపుకాసి అరెస్ట్ చేసిన విజయనగరం పోలీసులు**

విజయనగరం,జూన్7(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసం ఏసిన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏడుగురు నిరుద్యోగుల నుంచి రూ. 53 లక్షలు వసూలు చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రదీప్ నగర్‌కు చెందిన నిందితుడు కె.సాయి వెంకట్ సుజిత్.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఆసక్తి ఉన్నవారు తనను సంప్రదించాలని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టాడు. దానిని చూసిన విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి ప్రాంతాలకు చెందిన ఏడుగురు నిరుద్యోగ యువకులు సుజీత్‌ను సంప్రదించారు. విజయవాడలోని సెక్రటేరియట్‌లో పలు ప్రభుత్వ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు వేయిస్తామని చెప్పి వారి నుంచి రూ.53 లక్షలు తీసుకొని మోసం చేశాడు.నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లను సృష్టించి నిందితులు రూ.53 లక్షలు కాజేశారు. ఈ మేరకు నలుగురిని ఒకటో పట్టణం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు శనివారం మీడియాకు వెల్లడించారు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు సృష్టించి వారికి అందించారు. ఏడుగురు బాధితులను విజయవాడ తీసుకొచ్చి నెల రోజుల పాటు- అక్కడే ఉంచారు. తొందర్లోనే మీకు సమచారం ఇస్తామని చెప్పి వారిని వెళ్లిపొమ్మన్నారు. ఎంతకీ ఎలాంటి సమాచారం రాకపోవడంతో బాధితుల్లో ఒకరైన ఎస్.కోటకు చెందిన ఎస్.వినోద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ ఎస్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో ఐదుగురు ఏపీ వాసులు, నలుగురు హైదరాబాద్‌కు చెందిన వారు ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు. వారిపై కేసు నమోదు అయిందనే విషయం తెలిసిన వెంటనే నిందితులు పరారయ్యారు. ముఠాలో కీలక నిందితుడైన సాయి వెంకట్ సుజిత్‌కు ఆరోగ్యం బాగోలేదని చూసేందుకు మిగతా నిందితులు సీహెచ్ మహేష్, రూబిన్ కుమార్, జాన్, యాకూబ్ విజయనగరం వస్తున్నట్లు- పోలీసులకు సమాచారం వెళ్లింది. అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మాటు-వేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు నేరం చేసినట్లు- అంగీకరించారు. హైదరాబాద్‌లో నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు తయారు చేసినట్లు- విచారణలో తేలింది. పరారీలో ఉన్న మిగిలిన నిందితులనూ త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు.

# ఎఐజి ఆస్పత్రిలో స్వల్ప అగ్నిప్రమాదం

## అంబులెన్స్‌లో మంటలు చెలరేగి దగ్ధం

**హైదరాబాద్,జూన్7(సాక్ష్యం):** హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించిం. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బం వెంటనే ఫైర్ సిబ్బంకి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బం హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పిం. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైం. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యిం. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు- ఫైర్ సిబ్బం కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత క్దొరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్‌ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళ్తున్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కు అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వచ్చి వెళ్లిన కాసేపటికే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం సంచలనంగా మారిం. మాగంటిని పరామర్శించేందుకు బీఆర్‌ఎస్ నేతలతో పాటు- కాంగ్రెస్ నేతలు కూడా ఆస్పత్రికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. అయితే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. అపస్మారస్థితిలో ఉన్న ఎమ్మెల్యేకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందజేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆయనకు ఛాతినొప్పి రావడంతో కుటు-ంబసభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు సీపీఆర్ చేశారు. ఆ తరువాత వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందజేస్తున్నారు. నిన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా ఆస్పత్రికి వచ్చి ఎమ్మెల్యే కుటుంబసభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు న్యాయం

## - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి






**నాగర్ కర్నూల్, జూన్7(సాక్ష్యం):** బిజినపల్లి మండల కేంద్రం %వీజీ=% ఫంక్షన్ హాల్లో మండల కేంద్రంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు న్యాయం జరుగుతోంది అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేదల జీవితాల్లో సుస్థిరత తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఇందిరమ్మ పథకం ద్వారా పేదల ఇంటి కల నెరవేరుతోందని పేర్కొన్న ఎమ్మెల్యే,ఇల్లు కేవలం నివాస స్థలం మాత్రమే కాదు,అది ఒక కుటుంబానికి భద్రత, గౌరవం,భవిష్యత్తు ప్రతి లబ్ధిదారుని జీవితంలో ఇది కొత్త ప్రారంభం అవుతుంది.అని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బ్రాహ్మణులపై దౌర్జన్యాలు

## శాతవాహన కాలేజీ కూల్చివేతే నిదర్శనం

## మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**విజయవాడ,జూన్7(సాక్ష్యం):** రాష్ట్రంలో బ్రాహ్మణులపై దౌర్జన్యాలు పెరిగిపోయామని.. బ్రాహ్మణులను కూటమి ప్రభుత్వం బలహీనులుగా చూస్తోందంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. అందుకు నిదర్శనమే విజయవాడలో శాతవాహన కాలేజీ కూల్చివేతేనన్నారు. కాలేజీని కూల్చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ విష్ణు డిమాండ్ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లు- సైతం శిథిలాల కింద ఉండి పోతే ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. ఇదే కేసుకు సంబంధించి టీ-డీపీ ఎమ్మెల్సీ.. కాలేజీ ప్రతినిధిని కిడ్నాప్ చేశారు.. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని మల్లా విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీకి చెంన ఐదు ఎకరాల భూమిని కబ్జా చేయటానికే ఇలా దౌర్జన్యం చేశారు. కోర్టు తీర్పు ఉందని ఎలాంటి దౌర్జన్యమైనా చేస్తారా?. బ్రాహ్మణులు బలహీనంగా ఉన్నారని ఇలాంటి దాడులు చేస్తారా?. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కాలేజీల మీద కూడా చూపిస్తారా?. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దీనికి సమాధానం చెప్పాలన్నారు. అక్రమంగా భూములు లాక్కుంటే లోకేష్ ఏమీ మాట్లాడరా?. బ్రాహ్మణులను బలహీనులుగానే చూస్తారా?. పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు కూడా నమోదు చేయలేదు. దీన్ని వైఎస్సార్‌సీపీ సీరియస్‌గా తీసుకుంటుం. మా హయాంలో ఎప్పుడూ ఇలాంటి దారుణాలు జరగలేదు. విజయవాడలో దౌర్జన్యం రాజ్యమేలుతోం. కిడ్నాప్ చేసిన వారి మీద, కాలేజీని ధ్వంసం చేసిన వారిపై న్యాయ పోరాటం చేస్తాంఅని మల్లా విష్ణు హెచ్చరించారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

## - రక్తదానానికి యువత ముందుకు రావాలి




**నాగర్ కర్నూల్, జూన్7(సాక్ష్యం):** ప్రాణాపాయ,అపద సంకట స్థితిలో ఉన్న వ్యక్తికి అవసరమైన రక్తదానం చేయడంతో వారీ ప్రాణాలు కాపాడుటలో యువత ముందుండాలని యువ శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు అన్నారు.శనివారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రానికి చెందిన తిరుపతయ్య తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతూ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో చికిత్సకు చేరడంతో వైద్యులు నిర్ధారించి రక్తం తక్కువగా ఉంది ఎ.బి పాజిటివ్ రక్తం వెంటనే ఎక్కించాలనడంతో ఈ ప్రాంతంలో రక్తం లేకపోవడంతో యువశక్తి ఫౌండేషన్ మిషన్ సభ్యులు ప్రదీప్ వెంటనే స్పందించి అతనికి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచాడు.ఆరోగ్యవంతమైన యువతీ, యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని జిల్లా యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు మహేందర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ లో కిడ్నీ ఆపరేషన్ కోసం ఓ నెగటివ్,వనపర్తి జిల్లాలో తలసీమియా చిన్నారికి బి పాజిటివ్,నారాయణపేట జిల్లాలో గర్భిణీ స్త్రీకి బి నెగిటివ్ రక్తం,పాలమూరు జిల్లాలో గర్భిణీ స్త్రీకి బి నెగటివ్ రక్తం అందించామని కాగితాల మధు తెలిపారు.వివిధ జిల్లాలో యువత ముందుకు రావడంతో రక్తం ఉచితంగా అందజేస్తున్నామని ఆయన తెలిపారు.ఆపదలో ప్రాణాపాయ స్థితిలో రక్తం అవసరమైన వారు 9949446340, 9908806285 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.రక్తదానం చేసిన యువతను అభినందించారు.

# మేనిఫెస్టో హామీలకు మంగళం

## వైసిపి కన్నా తగ్గించిన పెన్షన్లు - మాజీమంత్రి సిదిరి అప్పలరాజు విమర్శలు

**అమరావతి,జూన్7(సాక్ష్యం):** వైసీపీ ఇచ్చిన పెన్షన్ల కంటే కూటమి ప్రభుత్వం తక్కువ ఇస్తోందని.. ఈ ఘనత చంద్రబాబుదే అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారంటూ దుయ్యబట్టారు. 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇస్తా అన్న చంద్రబాబు.. ఇప్పుడు అతిగతి లేకుండా వదిలేశారంటూ మండిపడ్డారు. ఇంటింటికి పెన్షన్స్ ఇచ్చే విధానం పోయిందని.. వృద్దులు, వికలాంగులు ఎండలలో ఉంటూ ఇబ్బడి పడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన పెట్టు-బడిదారులు భయపెడుతున్నారని తెలిపారు. దావోస్ కు వెళ్లిన చంద్రబాబు, లోకేష్ ఖాళీ చేతులతో వచ్చారు. ఏమైనా ప్రశ్నిస్తే రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఉచిత సిలెండర్ అన్నారు.. ఫ్రీ బస్ అన్నారు. అన్ని హామీల్లోనూ వెన్నుపోటు- పొడిచారు. నిరుద్యోగులకు భృతి, అమ్మకు వందనం, రైతులకు పీఎం కిసాన్ కిసాన్ ఇవ్వకుండా మోసం చేశారు. ఇంత చేతకాని ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఇచ్చిన హామీలను మొదటి సంవత్సరంలో ఇచ్చిన ఘనత వైసీపీది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో మొదట స్థానం తెచ్చింది సీఎం జగన్. రాష్ట్రంలో 22 శాతం జిడిపి రేట్ తగ్గిపోయింది. కూటమి వచ్చిన మొదటి ఏడాదిలోనే లక్షా యాభై వేళ కోట్ల అప్పులు చేశారు. ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు' అంటూ మండిపడ్డారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధన


## విస్తృతంగా బడిబాట నిర్వహణ - డిడోర్ టూ డోర్ ప్రచారం





**నర్వ జూన్7(సాక్ష్యం):** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలు,ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను గుర్తించారు.తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత వసతులను వివరించారు.పాఠ్య పుస్తకాలు,వర్క్‌బుక్స్,యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనంతో పాటు రాగి జావా అందిస్తున్న సదుపాయాల గురించి తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను తల్లిదండ్రులకు,గ్రామస్తులకు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థం చేయించేందుకు అత్యాధునిక %×ఫ్రీ% ప్యానెల్ బోర్డుల ద్వారా డిజిటల్ పాఠాలు భోదించటం జరుగుతుందని ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.గత విద్యా సంవత్సరం పదో తరగతి లో 100 శాతం ఉత్తీర్ణత సాధించటం తో పాటు,10 మంది విద్యార్థులకు 500 కు పైగా మార్కులు సాధించటం జరిగిందని వివరించటం జరిగింది.చదువు తో పాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు.గత విద్యా సంవత్సరం సైక్లింగ్ లో,షూటింగ్ బాల్ గేమ్స్ లో పాఠశాలకు చెందిన బాల,బాలికలు జాతీయ స్థాయిలో పాల్గొని బహుమతులు సాదించారని ఉపాధ్యాయులు మల్లేష్ తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో ఒక్క పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమం లో నర్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మన్యం,రాజు,శ్రీనివాసులు, సురేష్,స్వరూప, స్నేహ మరియు పాఠశాల మాజీ చైర్మన్ అయ్యన్న,విద్యార్థుల తల్లితండ్రులు వెంకటన్న,పుత్రసేన,బాబమ్మ,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన అలీ షబ్బీర్



**కామారెడ్డి టౌన్ జూన్7(సాక్ష్యం):** కామారెడ్డి పట్టణంలోని కోర్ట్ ఆవరణలో గల ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా నమాజ్ చేసి అందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని బక్రీద్ పండుగ విశ్వమానవాళికి అందిస్తున్నదని తెలిపారు.బక్రీద్ పండుగ భక్తి,త్యాగం,కరుణ,విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని అన్నారు.సకల మతవిశ్వాసాలను,సంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్రంలో దేశంలో పాలన కొనసాగాలని పేర్కొన్నారు.అన్నివర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసిమెలసి జీవించేలా,గంగా జమునా తహజీబ్‌ను కాపాడుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాతో ప్రార్థించానని అన్నారు.తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగాలని అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని,ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.



## మాల మహానాడు గ్రేటర్
## హైదరాబాద్ అధ్యక్షులుగా బివి రావు నియామకం



సికింద్రాబాద్, సాక్ష్యం జూన్ 7... విద్యార్థి దశ నుండే విద్యార్థి ఉద్యమాల్లో పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయవాద విద్యను అభ్యసించి గత 15 సంవత్సరాలుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో మాల మహానాడు క్రియాశీల కార్యకర్తగా బడుగు బలహీన వర్గాల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ ఉద్యమంలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేసిన న్యాయవాది బండ వరప్రసాదరావును గ్రేటర్ హైదరాబాద్ మాల మహానాడు అధ్యక్షులుగా శనివారం హైదరాబాదులో ప్రముఖ దళిత నాయకులు చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ జి వి వెంకట స్వామి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్ చేతుల మీదుగా నియామక పత్రం స్వీకరించిన బండ వరప్రసాద్ రావు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య, పాశం వెంకటేశ్వర్లు బేగరీ, మెదరిపాల్సన్,శివరాజ్ శుభాకాంక్షలు తెలిపారు.

## దివంగత బిజెపి రాష్ట్ర నాయకుడు అంపాల పద్మా రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన గవర్నర్ ఇంద్రసేనారెడ్డి





సికింద్రాబాద్, సాక్ష్యం, జూన్ 7... నాచారంలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డి దివంగత బీజేపీ నాయకుడు కె.శే అంపాల పద్మ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు పద్మ రెడ్డి పార్టీ విజయం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని, అప్పటి నుంచి తమకు పరిచయం ఉందని తెలిపారు. వారి మరణం బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, వై. సత్యనారాయణ రావు, రవి నాయక్, మర్రి మోహన్ రెడ్డి, బాల చందర్, డివిజన్ అధ్యక్షులు కొమ్ముగల నవీన్ కుమార్, రాగిరి మోహన్ రెడ్డి, మల్లా ప్రకాష్, రవికాంత్, ఉదయ్, కిరణ్, వెంకటేష్ గౌడ్, ఆనంద్, రవీందర్ రెడ్డి, బాలు, దయ గౌడ్, కృష్ణ, శేఖర్, వెంకటేష్, మంజు, జ్యోతి, లావణ్య, వింటూ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో మరో ముందడుగు

– 7,21,000 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఆవుల రాజిరెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 7 జూన్ శివ్వంపేట మండల కేంద్రంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి గారు, శివ్వంపేట మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన రూ .7,21,000 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు అందించిన ఆర్థిక సహాయాన్ని స్వీకరిస్తూ, తమ కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. వారు ప్రభుత్వానికి మరియు ముఖ్యంగా శ్రీ ఆవుల రాజిరెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ ఆవుల రాజిరెడ్డి గారు, "ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే మా లక్ష్యం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యం. ఈ సహాయ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురవి లింగ్యాతండా స్టేజి వద్ద రోడ్డు ప్రమాదం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 7 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ నుండి మరిపెడ వెళ్ళు జాతీయ రహదారి 365 పై కురవి లింగ్య తండ సమీపంలో రెండు వాహనాలు టాటా ఏసీ ట్రాలీ మరియు ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బాలిక మృతి.. ఆటోప్రమాదంలో మరణించిన అమ్మాయి తొడుసు నేహాశ్రీ(16) కురవి గ్రామవాసి. కురవి మండలకేంద్రంలోని తొడుసు వెంకన్న-సరిత ల కూతురు నేహాశ్రీ పదవతరగతి పరీక్షల్లో 560 మార్కులు సాధించింది. సోమవారం ఇంటర్మీడియట్ కాలేజీలో చేరేందుకు వెళ్లాల్సి ఉంది. ఇంతలోనే మృత్యువు రోడ్డుప్రమాదం రూపంలో ఆ..బాలికను బలితీసుకుంది. ఆటోడ్రైవర్ కానిగంటి రాజు ది కూడా కురవి మండలకేంద్రమే ఆయనకు కూడా తీవ్రగాయాలు అయ్యాయి

### నేడు తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు



మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 7 జూన్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జూన్ 7 హన్మకొండ హంటర్ రోడ్డులోని మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు గైనేని రాజన్ గారి సతీమణి డాక్టర్ స్వరూప శనివారం రోజున ఉదయం 9 :00 గంటలకు మరణించినారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మున్నూరు కాపు రాష్ట్ర సంఘం అధ్యక్షులు జనగాం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ %ఆ% చాగల్ మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సోనియాకు అస్వస్థత

సిమ్లా ఆస్పత్రిలో చేరిక

సిమ్లా,,జూన్7(సాక్ష్యం): కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియాగాంధీ చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్లు- చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్‌ఐ పరీక్షలు జరిపినట్టు- తెలుస్తోం. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

### హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో వర్షం

హైదరాబాద్,,జూన్7(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. అమీర్‌పేట, బోరబండ, బంజారాహిల్స్‌లో మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షంతో చల్లటి వాతావరణం ఏర్పడింది. యూసుఫ్‌గూడా, అమీర్‌పేట్‌లో వర్షపు జల్లులు కురిశాయి. ఎస్సార్ నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో వాన జల్లులు కురవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. మరోవైపు సనత్‌నగర్, ఎర్రగడ్డలో కూడా వర్షపు జల్లులు కురిశాయి. ఉదయం ఎండ వేడిమితో అల్లాడిన ప్రజలకు సాయంత్రం కురిసిన వర్షంతో కాస్తంత ఉపశమనం లభించింది.

### ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం

రాయ్‌పూర్,జూన్7(సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిల్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్టీఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

## తెలంగాణ కేబినెట్‌లో విజయశాంతికి చోటు?

– హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం – ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేకల పేర్లు!
– మాకూ కేబినెట్‌లో చోటివ్వండి – సిఎంను కోరిన మాదిగ ఎమ్మెల్యేలు

హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే విషయంలో అప్పుడూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి చోటు దక్కే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ జరుగనున్నదనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఖాయం అనేది సర్వత్రా చర్చ మొదలైంది. అలాగే వివేక వెంకట్ స్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు కూడా చోటు దక్కవచ్చని ప్రచారం సాగుతోంది. గతంలో గ్రేటర్ నుంచి రాష్ట్రమంత్రి వర్గంలో ప్రాతినిథ్యం ఉండేది. ప్రస్తుతం లేదు. అయితే, ఎన్నికల్లో గ్రేటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులెవరూ విజయం చేజిక్కించుకోలేదు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి రాష్ట్ర క్యాబినేట్ దక్కలేదు. నామినేటెడ్ కేటగిరిలోనూ పలువురు ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అందులో విజయశాంతి ఒకరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక.. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ప్రస్తుతం గ్రేటర్‌కు మంత్రి పదవి రావడం ఖాయమనే, అందులో విజయశాంతి పేరు అధికంగా వినిపిస్తున్న. ఎన్నికల్లో పార్టీ తరఫున ప్రచారం చేశారు. అధికారం వచ్చాక ఏమి అడగలేదని, ఎమ్మెల్సీ పదవిని పిలిచి ఇచ్చారనే టాక్ ఉన్న. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గం 11 మందితో ఉండగా అందులో ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కలకు మాత్రమే మంత్రి పదవి లభించిం. ఉన్న వారిలోనూ 1:3 గా చూసినా మరో మహిళకు మంత్రివర్గంలో చోటుక్కుండాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనూ విజయశాంతికి మంత్రి పదవి లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు సినిరంగానికి చెంద ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల చలనచిత్ర పరిశ్రమ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే దిశగా ప్రయత్నం చేసినట్టుగా ఉంటుందనే రాజకీయ వర్గాల్లోని అభిప్రాయం. ఇకపోతే వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల పేర్లుకూడా వినిపిస్తున్నాయి. రాహుల్ వీరిద్దరికీ హామీ ఇచ్చారని ప్రచారం. అయితే ఎవరెవరు అదృష్టవంతులో ఆదివారం ఉదయానికి తేలనుంది. ంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశంకల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరారు. వీరు ఇంతకు ముందే ఢిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గంలో ఎస్సీ మాగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగివచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

నదిలో గల్లంతయి ఏడుగురు యువకుల మృతి
ఏపిలో ఒకరు, తెలంగాణలో ఆరుగురు మృత్యువాత

అల్లూరు/భూపాలపల్లి,జూన్7(సాక్ష్యం): తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు చోట్ల రెండు విషాదాలు చోటు చేసుకున్నాయి. నదిలో ఈతకు వెళ్లిన యువకులు గల్లంతు అయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సీలేరు నదిలో సరదాగా నదీ స్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. అదే సమయంలో స్థానికులు గమనించి నదిలోకి యువకులను కాపాడేందుకు ప్రయత్నించారు. వీరిలో నలుగురు ఒడ్డుకు చేర్చగగారు కానీ, అభిలాష్ అనే యువకుడు మాత్రం గల్లంతయ్యాడు. చింతూరు మండలంలోని మోతుగూడెం సమీపంలో ఈ విషాదం సంభవించింది. నదిలో కొట్టుకుపోయిన యువకుడి ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇకపోతే అలాగే తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనూ ఆరుగురు నదీ స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ ఎగువ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. గోదావరిలో స్నానానికి వెళ్లిన ఏడుగురు యువకులు ప్రమాదవశాత్తూ ప్రవాహవేగానికి కొట్టుకుపోగా.. ఒకరు మాత్రమే సురక్షితంగా బయటపడిగారు. గల్లంతైన వారిలో నలుగురు యువకులు అంబటిపల్లికి చెందినవారు కాగా మిగతా ఇద్దరు కొర్లకుంట గ్రామస్థులు. కాగా, అంబటిపల్లికి చెందిన నలుగురూ ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం. ప్రమాద ఘటన గురించి తెలిసి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మహదేవపూర్ మండలం అంబటిపల్లి దగ్గరలో గల మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుం. అయితే, గల్లంతైన వారిలో అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగు యువకులు పద్మ మధుసూదన్, పద్మ శివ మనోజ్, తొగరి రక్షిత్, కర్నాల సాగర్, ఉండగా.. కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులైన పండు, రాహుల్ గోదావరిలో ఈతకొట్టడా సాయంత్రం స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి గల్లంతు అయ్యారు. కాగా, విషయం తెలుసుకున్న మహదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఇక, మేడిగడ్డ ఘటనపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులకు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్7(సాక్ష్యం): తెలంగాణలో ఓపెన్ స్కూల్‌లో టెన్త్, ఇంటర్ చదివి రాసిన పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అంటే టాస్ పేరుతో ఈ కోర్సులను నిర్వహిస్తోంది. ఇక్కడ టెన్త్, ఇంటర్ రెండు కోర్సులు పూర్తి చేయవచ్చు. వీటికు ఏప్రిల్, మే నెలల్లో పరీక్షలు పెట్టారు. ఆ ఫలితాలను అధికారులు విడుదల చేశారు. ఈ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్న వాళ్లు అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లి తమ ఫలితాలు చూసుకోవచ్చు. ఈ టాస్ చేపట్టిన ఓపెన్ ఇంటర్, టెన్త్‌కు సంబంధించిన థియరీ పరీక్షలు ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు జరిగాయి. ఉదయం, సాయంత్ర రెండు పూటల పరీక్షలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్ర 5.30 వరకు పరీక్షలు చేపట్టారు. ఈ కోర్సుకు సంబంధించిన ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్ 26నుంచి మే 3 వ తేదీ వరకు జరిగాయి. ఈ రెండు పరీక్షల ఫలితాలను అధికారులు వెబ్‌సైట్‌లో ఉంచారు. ఆన్‌లైన్‌లో వచ్చే ఫలితాల షీట్‌లో సబ్జెక్ట్ వైజ్‌గా మార్కులుంటాయి. మొత్తం ఎన్ని మార్కులు వచ్చాయో కూడా చూపిస్తారు. పరీక్ష రాసిన అభ్యర్థి పాస్ అయ్యాడో లేదో కూడా చెబుతుంది. ఓవరాల్‌గా, ప్రతి సబ్జెక్ట్‌లో విద్యార్థులు తమ ప్రతిభ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు. వచ్చే ఏడాదికి సంబంధించిన వివరాలు వెబ్‌సైట్‌లో త్వరలోనే పెట్టనున్నారు. ఈ కోర్సు వచ్చే అక్టోబర్ నుంచి ప్రారంభంకానుం. అంత వరకు రెగ్యులర్‌గా అప్‌డేట్స్ అంస్తుంటామని అధికారులు పేర్కొన్నారు. బయట సర్క్యులేట్ అయ్యే సమాచారాన్ని నమ్మొద్దని అధికారిక వెబ్‌సైట్‌లోనే పరీక్షలు, ఇతర వివరాలు అందిస్తామని అన్నారు. విద్యార్థులకు చదవు చెప్పడం, వారికి పరీక్షలు పెట్టడం, సర్టిఫికెట్స్ జారీ చేస్తుం. వివిధ కారణాలతో చదువును మధ్యలో మానేసిన వాళ్లకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుం. ఈ సొసైటీ ద్వారా ఓపెన్ విధానంలో టెన్త్, ఇంటర్ కోర్సులు పూర్తి చేయవచ్చు. ఓపెన్ విధానంలో చాలా మం విద్యావంతులు అవుతున్నారు. సర్టిఫికెట్స్ పొందుతున్నారు. వేర్వేరు ఉద్యోగాల్లో జాయిన్ అవుతున్నారు. ప్రభుత్వం పోటీ పరీక్షలకు ఈ సర్టిఫికెట్సను అనుమతి ఇస్తున్నారు. చాలా మంది ఈ విధానంలో చదువుకొని ఆర్మీలో చేరిన వారు ఉన్నారు.

## అమరావతి మహిళలను కించపర్చడం దారుణం

వైకాపా తీరుపై మండిపడ్డ మంత్రి అనగాని

అమరావతి,జూన్7(సాక్ష్యం): అమరావతి మహిళలను కించపరచడంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సీరియస్ అయ్యారు. అమరావతి మహిళలను అత్యంత దారుణంగా కించపరచడం నీచాతినీచం అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్ కు, ఆయన పేటీఎం బ్యాచ్ కు ఇంత కన్నా మంచి మాటలే రావా. ఇంతలా విషం కక్కుతారా. చివరకు మహిళలను కించపరచడం వైసీపీ చిల్లర బుద్ధికి నిదర్శనం. సీఎం చంద్రబాబు చెప్పినట్టు- అమరావతి నిజంగానే దేవతల రాజధాని. రాజధానిని నిర్మించడానికి చాలా రకాలుగా కష్టపడుతున్నాం. కానీ జగన్ బ్యాచ్ ఇలాంటి వాటితో వివాదాలు సృష్టిస్తున్నారు. అమరావతి మహిళల ఉసురు కారణంగానే 11 సీట్లకు పడిపోయారు. అమరావతి మహిళలను ఇంకా అవమానిస్తే ఆ పార్టీకి పుట్టగతులు ఉండవు. ఐదు కోట్ల మంది ఆంధ్రులకు అమరావతియే రాజధాని. మన రాజధాని మనకు ఎప్పటికీ ఉండిపోతుంది. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా అమరావతి ఆగదు. చంద్రబాబు హయాంలో కచ్చితంగా రాజధానిని కట్టి చూపిస్తాం. మాకు రాజధాని మహిళల గౌరవం ముఖ్యం. వైసీపీ వాళ్లకు ఇలా అవమానించడమే ముఖ్యం. వారికి ప్రజలు మరింత బుద్ధి చెప్పాలని అంటూ సత్యప్రసాద్ ఫైర్ అయ్యారు.



# ఫైనల్‌కు చేరిన అల్కరాజ్

స్పెయిన్ యువ టెన్నిస్ సంచలనం కార్లోస్ అల్‌కరాజ్ 2025 ఫ్రెంచ్ ఓపెన్ (రోలాండ్ గ్యారోస్) ఫైనల్‌కు చేరాడు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో అతడు ఇటలీ ఆటగాడు లోరెంజో ముసెట్టీపై విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్ నాటకీయంగా ముగిసింది %-% ముసెట్టీ గాయం కారణంగా మధ్యలోనే ఆటను వదిలివేశాడు.
స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్‌కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్ 2025 ఫైనల్‌కు ప్రవేశించాడు. ఇటలీ ఆటగాడు లోరెంజో ముసెట్టీతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. చివరి వరకు పోరాడిన ముసెట్టి గాయం కారణంగా వైదలొగడంతో కార్లోస్ అల్‌కరాజ్‌ను విజేతగా ప్రకటించారు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో అల్కరాజ్ మొదటి సెట్‌లో వెనుకంజలో ఉన్నాడు. మొదటి సెట్‌లో మాత్రం మూసెట్టీ చాలా దూకుడుగా ఆడాడు. రెండో సెట్‌లో మాత్రం అల్కకరాజ్ పుంజుకొని విజయం సాధించాడు. ఈ సెట్ హోరాహోరీగా సాగింది. తగ్గేదేలే అన్నట్టు ఇరువురు వీరోచితంగా పోరాడారు. ఆట ఆడుతున్న ముసెట్టి, అల్కరాజ్ ఊపిరి తీసుకోకుండా పోరాడుతుంటే చూసే ప్రేక్షకులు కూడా ఊపిరి బిగబట్టి చూశారు. మ్యాచ్ టై-బ్రేక్‌లో అల్కరాజ్ సెట్‌ను గెలుచుకున్నాడు. మూడో సెట్‌లో స్పెయిన్ ఆటగాడు పూర్తి ఆధిపత్యం చూపించాడు. 6-0తో సెట్ గెలుచుకున్నాడు. నాల్గో సెట్‌లో కూడా 2-0తో అల్కరాజ్ ఆధిక్యంలో ఉన్నారు. ఇంతలో ముసెట్టీకి గాయమైంది. ఆయన ఎడమ తొడ కండరాల పట్టేశాయి. మూడో సెట్ సమయంలో కూడా కాస్త ఇబ్బంది పడ్డాడు. అయినా ఆటను కంటిన్యూ చేశాడు. నాల్గో సెట్‌లో మాత్రం ఆ పోరాటాన్ని కంటిన్యూ చేయలేకపోయాడు. గాయం బాధ ఎక్కువైనందున ఆట నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటించాడు. ఈ విజయం స్పందించిన అల్కరాజ్ తాను సంతృప్తిగా లేనని చెప్పాడు. ముసెట్టీ అలా వైదొలగడం బాధగా ఉందన్నాడు. ఎప్పుడైనా పోరాడి గెలిస్తేనే కిక్ ఉంటుందని చెప్పుకొచ్చాడు. ఇలా ప్రత్యర్థి గాయం కారణంగా వైదొలగి మనం గెలిస్తే అది ధర్మబద్ధమైన గెలుపు కాదని అభిప్రాయపడ్డాడు. ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్న అల్కరాజ్ జానిక్ సిన్నర్ లేదా నోవాక్ జొకోవిచ్‌తో తలపడబోతున్నాడు. తమ సెమీఫైనల్ మ్యాచ్ వాళ్లిద్దరు ఆడనున్నారు. అందుకే ఈ మ్యాచ్ తాను చూస్తానని అన్నాడు అల్కరాజ్. అత్యుత్తమ మ్యాచ్‌లలో ఒకటి అవుతుందని అభిప్రాయపడ్డాడు. అందులో వాళ్లిద్దరి టెక్నిక్ ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. 2025 నాటికి కార్లోస్ అల్కరాజ్ నికర ఆస్తులు సుమారు 350 కోట్ల రూపాయలకుపైగా ఉంటాయని ఫోర్బ్స్ సహా అంతర్జాతీయ మీడియా సంస్థలు అంచనా వేస్తున్నాయి. కార్లోస్ అల్కరాజ్ ప్రపంచంలోనే అత్యంత సంపన్న టెన్నిస్ క్రీడాకారుడిగా సీఈవో టుడే 2025 లెక్కల చెబుతున్నాయి. పే చెక్ ఇండియా నివేదిక ప్రకారం అతని ఏడాది సంపాదన 38 కోట్లుపైమాటే అంటున్నారు. ప్రైజ్ మనీ ప్రకారం టోర్నమెంట్ల ద్వారా %వి%38 మిలియన్‌కు సంపాదించినట్టు తెలుస్తోంది. ఇవి కాకుండా వివిధ బ్రాండ్లకు అంబాజిడర్‌గా ఉన్నందున ఎండోర్స్‌మెంట్ డీల్ ద్వారా కూడా సంపాదన భారీగానే ఉంటుంది. ఇతను ప్రజల్లో ఒకసారి కనిపించేందుకు ఏడు నుంచి 15 కోట్ల రూపాయలు వరకు ఛార్జ్ చేస్తాడట. అల్కరాజ్ వద్ద మొత్తం నాలుగు లెటెస్ట్ ఫీచర్డ్ కార్లు ఉన్నాయి. అధునాతన టెక్ ఫీచర్లు ఉన్న బీఎండబ్ల్యూ 1 సిరీస్ లగ్జరీ, స్పోర్టీ ఎస్‌యూవీ ఉంది. హై-ఎండ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ బీఎండబ్ల్యూ %ఙ%1 కలిగి ఉన్నాడు. వింబుల్డన్ 2023 తర్వాత సెల్ఫ్ రివార్డ్‌గా బీఎండబ్ల్యూ %వీ%4 కొనుగోలు చేశాడు. స్టైలిష్, ఎలక్ట్రిక్ కారు మినీ కూపర్ ఎస్‌ఈ లిమిటెడ్ ఎడిషన్ కారు కూడా ఉంది.

# మరోసారి సత్తా చాటిన జ్యోతి యర్రాజీ

## గోల్డ్ మెడల్ సాధించిన తెలుగు తేజం

తెలుగు తేజం, భారత హర్డిల్ క్వీన్ జ్యోతి యర్రాజీ మరోసారి సత్తా చాటింది. తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్-2025లో బంగారు పతకం సాధించింది. శనివారం జరిగిన 100 మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో జ్యోతి 12.99 సెకన్లలో రేసును పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. చివరి రెండు హర్డిల్స్ వరకు వెనుకంజలో ఉన్న జ్యోతి యర్రాజీ రెప్పపాటు సమయంలో అందరినీ దాటుకుంటూ వచ్చి విజేతగా నిలిచింది. ప్రస్తుతం జ్యోతి యర్రాజీ రేసుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బంగారు పతకం సాధించిన జ్యోతి యర్రాజీకి తెలుగు రాష్ట్రాల ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు.జ్యోతితో పాటు పూజ, తేజస్ శిర్సే, అబ్దుల్లా అబూబాకర్ బంగారు పతకాలు సాధించారు. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్ రేసును తేజస్ శిర్సే 13.52 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఇది అతని కెరీర్ బెస్ట్ టైమింగ్ కావడం విశేషం. పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ తన మూడో ప్రయత్నంలో 16.21 మీటర్లు దూకి బంగారు పతకం గెలిచాడు. మహిళల 1500 మీటర్ల రన్నింగ్ ఈవెంట్‌లో పూజ 4:11.65 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో నాలుగు బంగారు పతకాలు చేరాయి. ఈ మెడల్స్ సంఖ్య పెరిగే అవకాశం ఉంది.జ్యోతి యర్రాజీ సూపర్ ఫామ్‌లో ఉంది. ఇటీవల సౌత్‌కొరియా వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ జ్యోతి యర్రాజీ గోల్డ్ మెడల్ సాధించింది. ఈ టోర్నీలో 100 మీటర్ల హర్డిల్స్‌ను జ్యోతి యర్రాజీ 12.96 సెకన్లలోనే పూర్తి చేసింది.కేరళ వేదికగా ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ 2025 పోటీల్లోనూ జ్యోతి యర్రాజీ బంగారు పతకం సాధించింది. ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన నేషనల్ గేమ్స్‌లోనూ జ్యోతి యర్రాజీ 100 మీటర్ల హర్డిల్స్‌తో పాటు 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలు గెలిచింది.





# ఆర్‌సీబీ అత్యుత్సాహమే తొక్కిసలాటకు కారణం

## బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా వెల్లడి

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజయోత్సవ వేడుకల్లో చోటు చేసుకున్న తొక్కిసలాటకు ఆ ఫ్రాంచైజీ అత్యుత్సాహమే ప్రధాన కారణమని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా అన్నారు. కాస్త సమయం తీసుకొని వేడుకలు నిర్వహించి ఉంటే ఈ దురదృష్టకర సంఘటన చోటు చేసుకునేది కాదని అభిప్రాయపడ్డారు. తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ప్రాణ నష్టం తప్పేదన్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్‌సీబీ.. 18 ఏళ్లుగా ఊరిస్తున్న టైటిల్‌ను అందుకుంది. దాంతో ఆ జట్టు అభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. దేశవ్యాప్తంగా ఆర్‌సీబీ అభిమానులు.. తమ అభిమాన జట్టు విజయాన్ని సెలెబ్రేట్ చేసుకున్నారు. ఆర్‌సీబీ సైతం బెంగళూరు వేదికగా విజయోత్సవ వేడుకలను నిర్వహించింది. ఆర్‌సీబీ ఫ్రాంచైజీ పిలుపుతో విజయోత్సవ సంబరాలకు అభిమానులు లక్షల్లో తరలివచ్చారు. దాంతో బెంగళూరు మొత్తం ఎరుపుమయంగా మారింది. సరైన ప్రణాళిక లేకపోవడంతో పాటు పోలీసుల భద్రతా వైఫల్యం కారణంగా చిన్నస్వామి స్టేడియం ముందు భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా.. 50 మంది గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులతో పాటు ఓ మహిళ కూడా ఉంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ సంఘటనపై తాజాగా మీడియాతో మాట్లాడిన బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా.. ఇలాంటి ఘటనలను మౌనంగా చూస్తూ ఉండలేమని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వేడుకల నిర్వహణ విషయంలో మార్గదర్శకాల జారీకి ఆలోచన చేస్తున్నామని చెప్పారు. 'ఆర్‌సీబీ ఫ్రాంచైజీ తొందరపాటు కారణంగానే ఈ ఘటన చోటు చేసుకుంది. కాస్త సమయం తీసుకొని వేడుకలు చేసుకుంటే ప్రాణ నష్టం తప్పేది. బీసీసీఐ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను మేం పకడ్బందీగా నిర్వహిస్తాం. కాస్త సమయం తీసుకుంటాం. టీ20 ప్రపంచకప్ విజయానంతరం ముంబైలో విక్టరీ పరేడ్‌కు కాస్త సమయం తీసుకున్నాం. బెంగళూరులో కూడా అదే చేయాల్సింది. బెంగళూరు జరిగింది దురదృష్టకర ఘటన. ఇది ఆర్‌సీబీకి సంబంధించిన ప్రైవేట్ వ్యవహారం. కానీ మేం మౌనంగా చూస్తూ ఉండలేం. ఈ దేశంలో క్రికెట్ సంబంధిత వ్యవహారాలకు మేం బాధ్యత తీసుకోవాల్సిందే. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రయత్నిస్తాం.'అని సెక్రటరీ దేవజిత్ సైకియా అన్నారు. ఇప్పటికే ఈ ఘటనపై న్యాయ విచారణకు కర్ణాటక ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. విచారణ చేపట్టిన పోలీసులు ఆర్‌సీబీ ఫ్రాంచైజీతో పాటు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు రఘురామ్ భట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌పై కేసులు నమోదు చేశారు. ఆర్‌సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసెలెతో పాటు ఈవెంట్ ఆర్గనైజర్స్ సునీల్ మాథ్యూ, కిరణ్, సుమంత్‌లను అరెస్ట్ చేశారు. మరోవైపు ఈ ఘటనకు బాధ్యులను చేస్తూ కర్ణాట ప్రభుత్వం బెంగళూరు పోలీస్ కమిషన్ బి దయానంద్‌ను సస్పెండ్ చేసింది. సీఎం సిద్దరమయ్య పొలిటికల్ సెక్రటరీ కూడా విధుల నుంచి తొలగించారు. మరికొందరు ఉన్నతాధికారులపైనా సస్పెన్షన్ వేటు పడింది.

# ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం అంటే నాకెంతో గౌరవం

## ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ కు డుమ్మా కొట్టడంపై ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్ మనసులోని మాటలను బయట పెట్టాడు. తన నిర్ణయాన్ని సమర్థించుకున్నాడు. గతనెల రెండో వారంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో వారం రోజులపాటు ఐపీఎల్ ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. వారం తర్వాత అంటే మే 18 నుంచి ఐపీఎల్ స్టార్ట్ కాగా, చాలామంది విదేశీ ప్లేయర్లు తాము ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయా జట్ల ట్రైనింగ్ సెషన్లకి చేరుకున్నారు. అయితే కొంతమంది విదేశీ ప్లేయర్లు మాత్రం బ్రేక్ తర్వాత ఇండియాకు రాలేదు. తమ స్వదేశంలోనే ఉండిపోయారు. అలాంటి వారిలో ఆస్ట్రేలియాకు చెందిన స్టార్క్ తోపాటు జాక్ ఫ్రేజర్ మెక్ గర్క్ తదితరులు ఉన్నారు. తాజాగా ఐపీఎల్ రీ స్టార్ట్ కు తను రాకపోవడం వెనకాల కారణాన్ని స్టార్క్ బయట పెట్టాడు. ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఉండటంతో తన మనసు రెడ్ బాల్ పైకి మళ్లిందని, అందుకే ఇండియాకు తిరిగి రాలేదని చెప్పుకొచ్చాడు. లాస్ట్ ఎడిషన్ ఫైనల్లో భారత్ ను ఓడించిన ఆసీస్.. ఈసారి డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది. ఇక ఐపీఎల్ రీ స్టార్ట్ తర్వాత తను తిరిగి రాకపోవడానికి కట్టుబడి ఉన్నానని స్టార్క్ తెలిపాడు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సరైన సమచారం లేకుండా తిరిగి రావడం కరెక్టు కాదని భావించినట్లు వెల్లడించాడు. ఇప్పటికీ దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నాడు. మరోవైపు ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఈనెల 11 నుంచి లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. అయితే ఆసీస్ జట్టులోనే జోష్ హేజిల్ వుడ్ మాత్రం ఐపీఎల్ రీ స్టార్ట్ అయ్యాక తిరిగి వచ్చాడు. తను ప్రాతినిథ్యం వహిస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మెయిడిన్ టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. ఇక ఐపీఎల్ రీస్టార్ట్ కు రాకపోవడం, టోర్నీ నుంచి తప్పుకోవడం లాంటిది కాదని స్టార్క్ అన్నాడు. తనవెంతో ఆదరించిన ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం అంటే తనకెంతో గౌరవమని చెప్పాడు. అయితే కొంతమంది ప్లేయర్ ఐపీఎల్ యాక్షన్ లో ఎంపికయ్యాక, టోర్నీ ప్రారంభానికి ముందు తప్పుకున్నారని, తాను అలాంటి వాడిని కాదని చెప్పుకొచ్చాడు. అయితే ఈ విషయాన్ని ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ హేరీ బ్రూక్ ను ఉద్దేశించే అన్నట్లు పలువురు భావిస్తున్నారు. తను గత రెండేళ్లుగా ఐపీఎల్ యాక్షన్ లో పేరు నమోదు చేసుకుని, వేలంలో అమ్ముడు పోయాక, టోర్నీ నుంచి తప్పుకున్నాడు. దీంతో అతనిపై ఈసారి బీసీసీఐ కొరడా ఝుళిపించి, నిషేధం కూడా విధించింది. అయితే తను బ్రూక్ మాదిరిగా చేయలేదని స్టార్క్ సంజాయిషీ ఇచ్చాడు. ఇక ఐపీఎల్లో ఆడిన మ్యాచ్ ల మేరకే డబ్బులు వస్తాయని సమాచారం. దీంతో స్టార్క్ కు తన రెమ్యునరేషన్ లో ఆ మేరకు కోత పడుతుందని తెలుస్తోంది. దీంతో తనకు లభించిన దానితోనే సంతృప్తి పడతానని స్టార్క్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చాడు.



# నార్వే చెస్ టోర్నీ ఛాంపియన్‌గా కార్ల్‌సన్

నార్వే చెస్ 2025 టోర్నమెంట్‌లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ చివరి రౌండ్‌లో ఊహించని రీతిలో ఓటమి చెందడం వల్ల మూడో స్థానానికే పరిమితయ్యాడు. దీంతో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్ తన చివరి రౌండ్‌లో గెలిచిన టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఉత్కంఠగా జరిగిన పదో రౌండ్‌లో గుకేశ్‌కు తీవ్ర నిరాశనే మిగిల్చింది. తొమ్మిదో రౌండ్ వరకు గుకేశ్ 14.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. టైటిల్



రేసులో ఉన్న గుకేశ్ పదో రౌండ్‌లో ఫాబియానో కరువానా (అమెరికా)తో తలపడ్డాడు. నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ రౌండ్‌లో చివరి క్షణాల్లో గుకేశ్ ఓడిపోయాడు. దీంతో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. అగ్రస్థానంలో ఉన్న కార్ల్‌సన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు.ఇక మహిళల విభాగంలో కోనేరు హంపి కూడా మూడో స్థానంతోనే టోర్నీని ముగించింది. తొమ్మిదో రౌండ్ లో లీ టింగ్‌జీ (చైనా) చేతిలో ఓడి 13.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. చివరి రౌండ్ లో వెన్‌జున్ (చైనా)తో హంపి క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకుంది. అయితే ఆర్మగెడినో విభాగంలో హంపి విజయం సాధించింది. దీంతో హంపి ఖాతాలో 15 పాయింట్లు వచ్చి చేరాయి. అగ్రస్థానంలో ఉన్న అనా ముజ్‌చుక్ (ఉక్రెయిన్, 16.5), వైశాలితో జరిగిన క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకోవడం వల్ల టైటిల్‌ను సొంతం చేసుకుంది. చివరి రౌండ్‌లో పుంజుకున్న చైనా క్రీడాకారిణి లీ టింగ్‌జీ (16) రెండో స్థానం సాధించింది.

# వెస్టిండీస్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

## మొదటి టీ20లో 21పరుగుల తేడాతో గెలుపు

వెస్టిండీస్‌తో మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌ను ఇంగ్లాండ్ అద్భుతంగా ప్రారంభించింది. ఈ మ్యాచ్‌లో పవర్‌ఫుల్ బ్యాటింగ్‌తో కెప్టెన్ జోస్ బట్లర్ మ్యాజిక్ చేశాడు. చెస్టర్-లే-స్ట్రీట్‌లో జరిగిన మొదటి టీ20 మ్యాచ్‌లో జోస్ బట్లర్ 59 బంతుల్లో 96 పరుగులు చేశారు. అతను కేవలం 25 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. బట్లర్ సెంచరీ చేయలేకపోయినప్పటికీ, అతని మెరుపు ఇన్నింగ్స్ ఇంగ్లాండ్‌ను విజయతీరాలకు చేర్చింది. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. ఆరు వికెట్లు కోల్పోయి వెస్టిండీస్‌కు 188 పరుగులు లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన వెస్టిండీస్ జట్టు 167/9 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లాండ్ ఈ మ్యాచ్‌లో 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌తో కెప్టెన్ అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడితే ఇంగ్లాండ్ స్పిన్నర్ లియామ్ డాసన్ బంతితో ప్రత్యర్థులను వణికించాడు. విజయంలో కీలక పాత్ర పోషించాడు. తన స్పెల్‌లో కేవలం 20 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీశాడు. స్పిన్ మాయాజాలంతో మలుపు తిప్పిన డాసన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' వరించింది. బట్లర్ అద్భుతమైన ఇన్నింగ్స్, లియామ్ డేంజరస్ బౌలింగ్‌తో ఇంగ్లాండ్ 21 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సాధించింది. ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు ప్రారంభం చాలా పేలవంగా మొదలైంది. రెండో ఓవర్లోనే బెన్ డకెట్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత బట్లర్, జేమీ స్మిత్ మధ్య మంచి భాగస్వామ్యం ఏర్పడింది. ఇద్దరూ కలిసి పరుగులు పెంచడానికి ప్రయత్నించారు, కానీ మోతీ తన స్పెల్ తో ఇంగ్లండ్‌ను దెబ్బతీశాడు. గుడాకేష్ మోతీ అద్భుతమైన బౌలింగ్ చేశాడు. అతని స్పెల్‌లో పరుగులు కోసం ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ తీవ్రంగా శ్రమించారు. అతని బౌలింగ్‌లో ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయారు అంటే అతను చేసిన అద్భుతం ఏంటో అర్థమవుతుంది. ఏడో ఓవర్ వరకు జాగ్రత్తగా ఆచితూచి ఆడిన ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ తర్వాత గేర్ మార్చే ప్రయత్నం చేశారు. ఎనిమిదో ఓవర్లో రోమారియో షెపర్డ్ బౌలింగ్ స్మిత్ అవుట్ అయ్యాడు. ఓవైపు తరచూ వికెట్లు పడుతున్నా , జోస్ బట్లర్ కాన్‌సెంట్రేషన్ మాత్రం కోల్పోలేదు. ధాటిగా ఆడుతూ 25 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేశాడు. 12వ ఓవర్ వచ్చేసరికి ఇంగ్లాండ్ పవర్ హిట్టర్లందరూ కరేబియన్ బౌలర్ల చేతిలో పెవిలియన్ చేరారు. హ్యారీ బ్రూక్‌ను రోస్టన్ ఛేజ్ ఔట్ చేయగా, టామ్ బాంటన్‌ను ఆండ్రే రస్సెల్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేశాడు. అప్పుడు ఇంగ్లాండ్ స్కోరు 116 పరుగులు, 4 వికెట్లు కోల్పోయింది. ఇక్కడి నుంచి బట్లర్ తన ఇన్నింగ్స్‌ను వేగవంతం చేశాడు. అతను షెపర్డ్ బంతిని అద్భుతంగా రివర్స్-స్వెట్ చేసి ఫోర్ కొట్టాడు. దీంతో 96 పరుగులకు చేరుకున్నాడు, సెంచరీ అవుతుందని అంతా అనుకన్నారు. కానీ అల్జారీ జోసెఫ్ అతన్ని ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేయడంతో సెంచరీ చేయకుండానే బట్లర్ ఇన్నింగ్స్ ముగిసింది. అతను షార్జాలో 2021 ప్రపంచ కప్ తర్వాత తన మూడో టీ20 సెంచరీని కోల్పోయాడు. 189 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన వెస్టిండీస్ జట్టు ప్రారంభంలో చాలా దూకుడుగా కనిపించింది. స్పిన్నర్స్ రంగంలోకి దిగడంతో వారి ఇన్నింగ్స్ కుప్పకూలింది. ఇంగ్లాండ్ అత్యంత ప్రభావవంతమైన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ లియామ్ డాసన్ వెస్టిండీస్‌పై నాలుగు ఓవర్లలో కేవలం 20 పరుగులు ఇచ్చి 4 కీలక వికెట్లు తీశాడు. అతను వెస్టిండీస్ బ్యాటింగ్‌ను పూర్తిగా దెబ్బతీశాడు. అతనితో పాటు ఇతర బౌలర్లు కూడా మంచి లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేశారు, ఫలితంగా వెస్టిండీస్ జట్టు 167/9 పరుగులు చేసి ఆలౌట్ అయింది.



# ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ, సన్ పిక్చర్స్ కాంబోలో రూపొందుతోన్న భారీ విజువల్ వండర్ పాన్ ఇండియా చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ క్వీన్ దీపికా పదుకొనె

ఇండియన్ సినీ ఇండస్ట్రీలో సంతోషంలో మునిగిపోయే బ్లాక్ బస్టర్ ప్రకటన వచ్చేసింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో దిగ్గజ సంస్థ కళానిధి మారన్‌కు చెందిన సన్ పిక్చర్స్ కాంబోలో పాన్ ఇండియా భారీ ఎంటర్‌టైనర్ రూపొందుతోన్న సంగతి తెలిసిందే. అనౌన్స్‌మెంట్ నుంచే సినిమాపై ఆకాశాన్నంటేలా అంచనాలు ఏర్పడ్డాయి. దీన్ని నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లేలా బాలీవుడ్ గ్లామరస్ క్వీన్ దీపికా పదుకొనె కూడా ఈ టీమ్‌తో జాయిన్ కావటం విశేషం. పాన్ ఇండియా లెవల్లో బిగ్గెస్ట్ బడ్జెట్ విజువల్ వండర్ మూవీగా తెరకెక్కబోతున్న ఈ చిత్రం అద్భుతమైన తారాగణంతో ప్రభంజనం సృష్టించబోతోంది.

ఈ భారీ కాంబోను తెలియజేసేలా విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో అభిమానులను, ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. డైరెక్టర్ అట్లీతో దీపికా పదుకొనె మాట్లాడే సన్నివేశాలతో ప్రారంభమైన ఈ వీడియో ఆమె శక్తివంతమైన పాత్రలోకి మారుతున్న విధానాన్ని చూపించిన తీరు అందరిలో ఉత్కంఠతను రేపుతోంది. హెడ్‌గేర్‌ను ధరించి ఆమె ఫుల్ కాస్ట్యూమ్స్‌తో సెట్లోకి అడుగు పెడుతూ యుద్ధానికి సిద్ధమైంది. మరోసారి క్వీన్ విజయం సాధించనుందనేది దీంతో స్పష్టమవుతోంది.

ఈ చిత్రం కోసం ఇండియన్ సినీ ఇండస్ట్రీని శాసించే నాలుగు శక్తులు ఒక చోటకు చేరుతున్నాయి. వారెవరో కాదు.. ఒకరేమో పుష్ప చిత్రంతో నేషనల్ అవార్డ్ గెలుచుకున్న అల్లు అర్జున్, జవాన్, తెరి, బిగిల్, మెర్సల్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన సెనసేషనల్ డైరెక్టర్ అట్లీ, ఇండియన్ మీడియాలో ఎంతో శక్తివంతమైన సన్ నెట్ వర్క్‌తో పాటు ఇప్పుడు ఇండియన్ సినిమాల్లో పవర్‌ఫుల్, వెర్సటైల్ స్టార్స్‌లో ఒకరైన దీపికా పదుకొనె కథానాయికగా జాయిన్ కావటం అనేది సినిమా స్కేల్, ప్రతిష్ట మరో ఎత్తుకు చేరుకుంది.

ప్రస్తుతానికి ప్రాజెక్ట్ AA22 x A6 అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలో ఓ మైలురాయిగా నిలవనుంది. హృదయాన్ని హత్తుకునే



భావోద్వేగాలు, రొమాలు నిక్కబొడిచే యాక్షన్ సన్నివేశాలు, గ్రాండ్ విజువల్స్, మన సంస్కృతికి అద్దం పట్టే కథ, గ్లోబల్ లుక్‌తో ప్రేక్షకులను మెప్పించేలా ఉండనుంది. ఈ సంవత్సరం చివరలో సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. త్వరలోనే నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన మరిన్ని వివరాలను మేకర్స్ తెలియజేయనున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు అట్లీ మాట్లాడుతూ ''జవాన్ సినిమాలో దీపిక మేడమ్‌తో కలిసి పని చేశాను.అదొక అద్భుతమైన అనుభవం. ఆమె నటనకు సంబంధించిన పరిధి, శక్తి, ప్రతి ఫ్రేమ్‌లో ఆమె అందరినీ తనవైపు తిప్పుకునేలా చేసిన గ్రేస్ గొప్పగా ఉంటాయి. ఆ సినిమాలో ఆమె పాత్ర ఎంత కీలకంగా ఉండి ముందుకు నడిపించిందో మనకు తెలుసు. ఇప్పుడు అల్లు అర్జున్ గారితో పాటు దీపికా పదుకొనె గారు కలిసి సినిమా చేయటం అనేది దర్శకుడి కల నేరవేరినట్టయ్యింది. మరచిపోలేని ఓ గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇందులో సృష్టించబోతున్నాం'' అన్నారు.

సన్ పిక్చర్స్ స్పందిస్తూ ''దీపికా పదుకొనె మా ప్రాజెక్ట్‌లో జాయిన్ కావటం అనేది ప్రాజెక్ట్‌ని మరో రేంజ్‌కి తీసుకెళ్లింది. ఆమె స్టార్ పవర్, భరోసా, ఎవరూ సాటిరాని విధంగా ఉండే ఆమె స్క్రీన్ ప్రెజన్స్ ఈ సినిమాపై గొప్ప ప్రభావాన్ని చూపిస్తుందనటంలో సందేహం లేదు. అల్లు అర్జున్ తిరుగులేని ఎనర్జీ, అట్లీ విజన్, దీపిక బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌లతో ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేక్షకులకు ఐకానిక్ సినిమాను రూపొందించబోతున్నాం'' అన్నారు.
అల్లు అర్జున్‌తో దీపికా పదుకొనె జోడీ కడుతుండటం, అట్లీ డైరెక్షన్, సన్ పిక్చర్స్ గ్రాండ్ విజన్‌తో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఉన్న హద్దులను చెరిపేసి, సిల్వర్ స్క్రీన్‌పై మరచిపోలేని సరికొత్త శక్తితో, అందరి హృదయాల్లో నిలిచిపోయే లెగసీని క్రియేట్ చేయటానికి సిద్ధమైంది.



## హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'కు డబ్బింగ్ పూర్తి చేసిన కింగ్ నాగార్జున

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది.

కుబేర మూవీ జూన్ 20 న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా కింగ్ నాగార్జున 'కుబేర'కు తన డబ్బింగ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా డబ్బింగ్ స్టూడియోలో నాగార్జున, శేఖర్ కమ్ముల, నిర్మాత పుష్కర్ రామోహన్ కలసి మాట్లాడుతున్న ఫోటోలని మేకర్స్ షేర్ చేశారు. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. ప్రమోషనల్ కంటెంట్ తో కుబేర మీద ఉన్న హైప్ నెక్స్ట్ లెవెల్ కి చేరుకుంది. క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్ తో అదరగొట్టే శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్ గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.

## గౌతమ్ 'సోలో బాయ్' జూలై 4న విడుదల!

బిగ్ బాస్ షోతో పాపులర్ అయిన యంగ్ హీరో గౌతమ్ తాజా చిత్రం 'సోలో బాయ్' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవీన్ కుమార్ దర్శకత్వంలో సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సతీష్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా మెరవను



న్నారు. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌లో పోసాని కృష్ణ మురళి, అనిత చైదరి, అరుణ్ కుమార్, ఆర్కే మామ, షఫీ, డాక్టర్ భద్రం వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఇప్పటికే విడుదలైన 'సోలో బాయ్' ఫస్ట్ లుక్ పోస్టర్, సాంగ్ సినీ లవర్స్‌ను ఆకర్షిస్తున్నాయి. తాజాగా రిలీజైన పోస్టర్‌లో గౌతమ్.. రమ్య పసుపులేటితో కలిసి కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రొమాంటిక్ లుక్‌లో ఆకట్టుకున్నాడు. ఈ పోస్టర్ యూత్‌లో హైప్ క్రియేట్ చేస్తోంది. మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని జూలై 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. యూత్‌ఫుల్ కథతో, రొమాంటిక్ వైబ్‌తో, ఎంటర్‌టైన్‌మెంట్ డోస్‌తో ఈ సినిమా ప్రేక్షకులను ఫుల్ ఎంగేజ్ చేయనుంది. గతంలో 'ఆకాశ వీధుల్లో' చిత్రంతో ఆకట్టుకున్న గౌతమ్ మరోసారి హీరోగా ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడో చూడాలి!

## ప్రసిద్ధ నృత్యకళాకారిణిఅమెరికాలో స్థిరపడిన నిన్నటి మేటి నటీమణి"విజయభాను" ఇకలేరు!!

విజయభాను అనే పేరుతో ఒక నటీమణి ఉండేవారని, తెలుగు సినిమా రంగంలో విజయపతాకం ఎగురవేయడమే కాకుండా... తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ నటించి మెప్పించారని ఈతరం వారికి తెలియకపోవచ్చు. కానీ 70వ దశకంలో ఒక వెలుగు వెలిగి అప్పటి అగ్ర కథానాయకులందరి సినిమాల్లోనూ నటించారు విజయభాను. ముఖ్యంగా అప్పట్లో "రాజబాబు - విజయభాను" జంటకు ఒక రేంజ్ లో క్రేజ్ ఉండేదని చెబుతారు!!

కేవలం పదేళ్ల వ్యవధిలోనే వందకు పైగా సినిమాలు చేసి... "విజయ భానా మజాకా" అనిపించుకుని... తెలుగులోనే కాకుండా తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ నటించి.. అప్పట్లోనే "పాన్ ఇండియా పాపులర్ యాక్ట్రెస్"గా పేరు గడించిన విజయభాను... ఇటీవల ఇండియాకు వచ్చి... తిరిగి అమెరికాకు వెళ్లకుండా... తిరిగి రాని లోకాలకు తరలిపోయారు. ఆమె వయసు 68.. ఆమె ఏకైక కుమార్తె అమెరికాలోని ఓ ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. అనంతపురం విజయభాను స్వస్థలం. అయితే ఆమె పుట్టింది, పెరిగింది, పేరు తెచ్చుకుంది చెన్నైలోనే!!

కెరీర్ పీక్స్ లో ఉండగానే ఓ అమెరికన్ తో పీకల్లోతు ప్రేమలో పడిపోయి... కెరీర్ తో పాటు ఇండియానూ విడిచిపెట్టి అమెరికా లోని లాస్ ఏంజెల్స్ లో స్థిరపడిపోయారు విజయభాను. స్వతహా నాట్యకారిణి కావడంతోపాటు..."నాట్యమయూరి" బిరుదాంకితురాలైన విజయభాను...లాస్ ఏంజెల్స్ లో "శ్రీ శక్తి శారదా నృత్యనికేతన్" పేరుతో నృత్య కళాశాల స్థాపించి, వేలాది మందికి తర్ఫీదు ఇచ్చారు. మన భారతీయ నాట్యకళలైన "భరతనాట్యం, కూచిపూడి, కథక్, కథాకేళి" వంటి అన్ని నృత్యరీతుల లోనూ నిష్ణాతురాలైన విజయభాను ప్రపంచవ్యాప్తంగా లెక్కకుమిక్కిలిగా నాట్య ప్రదర్శనలు ఇచ్చి ఉండడం విశేషం. మన తెలుగు సినిమా రంగం నుంచి అమెరికాలోని లాస్ ఏంజిల్స్ ఎవరు వెళ్లినా... విజయ భాను ఎంతో ఆత్మీయంగా ఆతిధ్య మిచ్చేవారు!!

అమెరికా కోడలుగా మారి, అక్కడే స్థిరపడినప్పటికీ... భారతీయ మూలాలు ఎన్నడూ మరువని ఈ భరతమాత ముద్దుబిడ్డ... అనంతపురంలో ఆమె మాతృమూర్తి కట్టించిన "శివ నారాయణ పంచముఖ ఆంజనేయ దేవాలయం" అభివృద్ధికి ఇతోధికంగా సాయం చేశారు. సేవాదృక్పధం, మానవతావాదం మెండుగా కలిగిన ఈ "అనంత పురం ఆడపడుచు" తన సహాయం కోరి వచ్చిన వందలాది మంది జీవితాల్లో వెలుగులు నింపారు. గత నెలలో ఇండియా పర్యటనకు వచ్చి, చెన్నైలోని తన ఇంటిని చూసుకునేందుకు వెళ్లిన విజయభాను... ఎండ వేడి తట్టుకోలేక వడదెబ్బకు లోనై... అర్ధాంతరంగా అశువులు బాశారు. "తన ఇంట్లో చనిపోవడం కోసమే ఆమె పనిగట్టుకుని అమెరికా నుంచి ఇండియా వచ్చారా...?" అనిపించేలా.. ఎక్కడైతే ఆమె



ఒంటరిపోరాటంతో ఒక నటిగా, విరాజిల్లారో... అక్కడే మృత్యువు ఒడిలో ఒంటరిగా ఒదిగిపోయారు!!

చిరంజీవి, కమల్ హాసన్, జయసుధలతో కె. బాలచందర్ తెరక్కించిన దృశ్యకావ్యం "ఇది కథ కాదు" చిత్రలో కీలక పాత్ర పోషించి ప్రేక్షకుల మనసు దోచుకున్న విజయభాను... ఆ చిత్రంలో కనబరిచిన అత్యుత్తమ నటనకు "ఉత్తమ సహాయ నటి"గా నంది పురస్కారం అందుకున్నారు. నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి చేతుల మీదుగా "నాట్యమయూరి" బిరుదునూ అందుకున్నారు. "నిప్పులాంటి మనిషి (ఎన్టీఆర్), ఇది కథ కాదు (చిరంజీవి - కమల్ హాసన్), కిలాడి బుల్లోడు (శోభన్ బాబు), ఒక నారి వంద తుపాకులు (విజయ లలిత), చందన (హీరోగా రంగనాద్ మొదటి చిత్రం),, ప్రియబాంధవి (శారద), స్త్రీ (కృష్ణంరాజు), శభాష్ పాపన్న (జగ్గయ్య), చిన్నికృష్ణుడు" (జంధ్యాల - ఘట్టమనేని రమేష్ బాబు) తదితర చిత్రాలు విజయభాను పేరు ఆరోజుల్లో మారుమ్రోగేలా చేశాయి!!

విజయభాను గురించి... అమెరిక లోనే స్థిరపడిన ఆమె సోదరి "కలైమామణి డా. సిందూరి జయసింఘే" మాట్లాడుతూ... "మా అక్క నిజంగా ఒక దేవత. ఒక పోరాట శక్తి. ఎన్నో కుటుంబాలకు ఆమె జీవనజ్యోతి. ఎందరికో ఆదర్శమూర్తి. ఆమెకు నివాళిగా... అత్యంత స్ఫూర్తిదాయకమైన ఆమె జీవితంపై ఒక పుస్తకం తీసుకురావాలని మేము సంకల్పించాం. జయప్రదగారు మా అక్కకు చాలా సన్నిహితురాలు. చెన్నైలో నిర్వహించిన మా అక్క "దశదినకర్మ"కు కూడా వారు హాజరయ్యారు. మా అక్క ప్రేరణతోనే నేనూ అమెరికా వచ్చి, ఇక్కడే స్థిరపడి... నేను కూడా డాన్స్ ఇనిస్టిట్యూట్ నడుపుతున్నాను. అక్కతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్న వారందర్నీ కలిసి... అక్క పుస్తకాన్ని వీలైనంత సమగ్రంగా తీసుకురావాలని భావిస్తున్నాం" అన్నారు!!

విజయభాను ఆకస్మిక మృతి పట్ల ప్రముఖ కథానాయకి - మాజీ పార్లమెంటు సభ్యురాలు జయప్రద, ప్రముఖ నటులు సుమన్, ప్రముఖ దర్శకనిర్మాత వై.వి.ఎస్.చౌదరి తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు!!



## మలయాళ చిత్రం 'అలప్పుళ జింఖానా' ఇప్పుడు తెలుగు , తమిళ్, కన్నడ మరియు హిందీ భాషల్లో సోనీ లివ్ లో జూన్13 నుంచి స్ట్రీమింగ్ కానున్నది.

కడుపుబ్బా గట్టిగా నవ్వేందుకు రెడీగా ఉండండి స్పోర్ట్స్, కామెడీ, డ్రామా వంటి ఎలిమెంట్స్‌తో థియేటర్స్‌లో ప్రేక్షకులను మెప్పించిన మలయాళ చిత్రం 'అలప్పుళ జింఖానా' ఇప్పుడు ఓటీటీలో ఆడియెన్స్‌ను అలరించటానికి తెలుగు , తమిళ్, కన్నడ మరియు హిందీ భాషల్లో సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ మాధ్యమం సోనీ లివ్‌లోఎక్స్‌క్లూజివ్‌గా జూన్13 నుంచి స్ట్రీమింగ్ కానుంది.

'అలప్పుళ జింఖానా' కథలోకి వెళితే, ప్రధాన పాత్రధారి జోజో జాన్సన్ (నస్లెన్), ఓ కాలేజీ విద్యార్థి. ఇతడు ముచ్చటపడి తనకు నచ్చిన కాలేజీలోకి స్పోర్ట్స్ కోటా ద్వారా జాయిన్ కావటానికి బాక్సింగ్‌లో చేరతాడు. అయితే కథ అసలు మలుపు అక్కడే తీసుకుంటుంది అతడు తన స్నేహితులతో కలిసి కఠినమైన, అసలు బాక్సింగ్‌ను నేర్పించే కోచ్ ఆంటోనీ జోషువా (లుక్‌మాన్ అవరాన్)ను కలిసినప్పుడు. పట్టుదల, శ్రమ, బాక్సింగ్‌లో తగిలే నిజమైన దెబ్బల గురించి మాట్లాడతాడు. దీని కోసం అతను ఎంచుకున్న షార్ట్ కట్ ప్రయాణంలో తనను తాను తెలుసుకుని కష్టపడతాడు. దీంతో ఆ జర్నీ అతనికొక మరుపురానిదిగా మారుతుంది.
ఈ సందర్భంగా నస్లెన్ మాట్లాడుతూ ''అలప్పుళ జింఖానా చిత్రంలో నేను జోజో పాత్రలో నటించటం మంచి అనుభూతినిచ్చింది. ఈ పాత్రలో నటించటం ద్వారా నాలోని బలహీనతలు, బలాలను తెలుసుకోగలిగాను. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావటం చాలా సంతోషంగా ఉంది. జూన్13న సోనీ లివ్ ద్వారా యావత్ దేశం ఈ చిత్రాన్ని వీక్షించనుంది'' అన్నారు. ఖలీద్ రెహ్మాన్ దర్శకత్వం వహించటంతో పాటు జాబిన్ జార్జ్, సమీర్ కరాట్, మరియు సుబీష్ కన్నంచేరి కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో నస్లెన్, లుక్‌మాన్ అవరాన్, గణపతి ఎస్. పొదువాల్, సందీప్ ప్రదీప్, అనఘా రవి, ఫ్రాంకో ఫ్రాన్సిస్, బేబీ జీన్, శివ హరిహరన్ తదితరులు నటించారు.కథలోని చక్కటి కామెడీని, గందరగోళాన్ని బ్యాలెన్స్ చేస్తూ తెరకెక్కించిన ఈ చిత్రం అందరినీ అలరించింది. సోనీ లివ్‌లో 'అలప్పుళ జింఖానా' చిత్రాన్ని చూడటానికి మీ క్యాలెండర్‌లో జూన్13ను మార్క్ చేసుకోండి.. ఎందుకంటే ఇదొక సినిమాయే కాదు.. నవ్విస్తూనే జీవిత పాఠాలను నేర్పిస్తుంది.

## అంచనాల్ని అమాంతం పెంచేసిన ఆది సాయి కుమార్ 'శంబాల' టీజర్

యంగ్ అండ్ వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్'. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ వంటి వారు నటిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ 'శంబాల' నుంచి వచ్చిన పోస్టర్‌లు, పాత్రల్ని రివీల్ చేస్తున్న తీరు అందరిలోనూ ఆసక్తిని పెంచేసిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే 'శంబాల' మేకింగ్ వీడియోని కూడా రిలీజ్



చేసి అంచనాలు పెంచేశారు. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు.
'ఈ విశ్వంలో అంతు పట్టని రహస్యాలెన్నో ఉన్నాయి.. సైన్స్‌కి సమాధానం దొరకనప్పుడు మూఢ నమ్మకం అంటుంది.. అదే సమాధానం దొరికితే అదే తన గొప్పదనం అంటుంది'.. 'పంచ భూతాలని శాసిస్తోందంటే ఇది సాధారణమైనది కాదు.. దీని ప్రభావం వల్ల మనం ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందో ఊహించలేం'.. 'ఇప్పుడు ఈ రక్కసి క్రీడను ఆపాలంటే'.. అంటూ వచ్చిన వాయిస్ ఓవర్.. చూపించిన డైలాగ్స్‌తో సినిమా రేంజ్ ఏంటో అందరికీ అర్థం అవుతోంది.

ఇందులో ప్రవీణ్ కే బంగారి అందించిన విజువల్స్, శ్రీచరణ్ పాకాల ఇచ్చిన బీజీఎం అన్నీ కూడా నెక్ట్స్ లెవెల్లో ఉన్నాయి. పాన్ ఇండియన్ మూవీకి సరిపడా సబ్జెక్ట్, కంటెంట్ ఉందని ఈ టీజర్ చెప్పకనే చెప్పేస్తోంది. ఇక ఇందులో అంతరిక్షం నుంచి ఏదో ఒక అతీంద్రయ శక్తి ఉన్న ఉల్క, రాయి లాంటిది ఓ గ్రామంలో పడటం.. దాని ప్రభావంతో ఊర్లోని జనాలు చనిపోవడం, వింతగా ప్రవర్తించడం జరుగుతుంటుంది. దాన్ని ఛేదించేందుకు హీరో రావడం.. ఓ ఊరితో పోరాటం చేయడం వంటి ఆసక్తికరమైన అంశాలతో శంబాలను తెరకెక్కిస్తున్నారని టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ఇక ఈ టీజర్‌తో మూవీ మీద ఒక్కసారిగా అంచనాలు పెంచేశారు.

ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

### కోలీవుడ్‌లో నెంబర్‌వన్‌గా మమిత బైజు

కొత్త సినిమాల టాపిక్ వచ్చిన్ ప్రతిసారీ క్రేజ్ ఉన్న హీరోయిన్లను గురించి మాట్లాడుకోవడం అలవాటు. ఇప్పుడు మమిత బైజు గురించి కూడా కోలీవుడ్‌లో అలాంటి టాపిక్కే నడుస్తోంది. ఫోర్త్ కమింగ్ స్టార్ హీరోల సినిమాల్లో నాయికగా మమిత పేరే స్ట్రాంగ్‌గా వినిపిస్తోంది. ప్రేమలు సినిమాతో పాపులారిటీ సంపాదించుకున్నారు మమిత బైజు. తెలుగులో వరుస సినిమాలతో హల్‌చల్ చేసే అవకాశాలు చాలానే ఉన్నాయనే టాక్ అప్పట్లో బాగా నడిచింది. బట్, సర్‌ప్రైజింగ్గా ఆమె కోలీవుడ్‌కే పరిమితమయ్యారు. ప్రస్తుతం విజయ్‌తో జననాయగన్ సినిమా చేస్తున్నారు మమిత. ఇటు తెలుగు ప్రొడక్షన్ హౌస్‌కి కూడా సైన్ చేశారు ఈ బ్యూటీ. ప్రదీప్ రంగనాథన్ నెక్ట్స్ సినిమాలో నాయికగా నటిస్తున్నారు మమిత బైజు. ఈ సినిమా ఓపెనింగ్ ఆ మధ్య జరిగింది.

## మైత్రి మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి & అనంతిక సనీల్‌కుమార్ '8 వసంతాలు' హార్ట్ టచ్చింగ్ సెకండ్ టీజర్ రిలీజ్

ఫస్ట్ టీజర్‌తో ఒక సంచలనం సృష్టించిన తర్వాత' 8 వసంతాలు' చిత్ర నిర్మాతలు ఇప్పుడు సెకండ్ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ మంచి ఎమోషనల్ ఎక్స్ పీరియన్స్ అందించింది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సనీల్‌కుమార్ ప్రధాన పాత్రలో



నటించారు. టీజర్ విజువల్ గా కవితాత్మక సన్నివేశంతో ప్రారంభమవుతుంది. వర్షంలో తడిసిన అనంతిక, ఊటీకి వచ్చిన కొత్త తెలుగు రచయిత సంజయ్‌ను గమనిస్తుంది. "అతను పదాలని ప్రేమతో రాస్తే తడిసిన గులాబీ పువ్వుల్లా వుంటాయి. అదే కసితో రాస్తే పిన్ తీసిన గ్రెనేడ్ లా ఉంటాయి'అనే వాయిస్ సంజయ్ పాత్రని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. "అమ్మాయిలకి కత్తి పట్టుకుని రౌద్ర రసం చూపేవాడు కంటే.. కన్నీళ్లు తుడుస్తూ కరుణ రసం చూపించేవాడు అంటేనే ఇష్టం" అనే డైలాగ్ యూనివర్సల్ గా కనెక్ట్ అవుతోంది. "ప్రేమ చేరుకోవడానికి ఒక గమ్యం కాదు, మనం చేయాల్సిన ప్రయాణం" అనే హార్ట్ టచ్చింగ్ లైన్ తో టీజర్ ముగుస్తుంది. ఇది సినిమా ఎమోషనల్ డెప్త్ ని తెలియజేస్తోంది. విజువల్ గా, ప్రతి ఫ్రేమ్ ఒక పెయింటింగ్ లా వుంది. విశ్వనాథ్ రెడ్డి అద్భుతమైన సినిమాటోగ్రఫీ, హేషమ్ అబ్దుల్ వహాబ్ మనసుని కదిలించే స్కోర్‌తో ఫణీంద్ర నర్సెట్టి అద్భుతమైన సంభాషణలు ప్రాణం పోసుకున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు ఫస్ట్ క్లాస్. అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైన్ సినిమా లీనమయ్యే అనుభూతిని పంచాయి. శశాంక్ మాలి ఎడిటర్‌గా వ్యవహరిస్తుండగా, బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. అనంతిక సనిల్‌కుమార్ అద్భుతంగా కనిపించారు. తన పెర్ఫార్మెన్స్ హార్ట్ టచ్చింగ్ గా వుంది. అద్భుతమైన కథనంతో, 8 వసంతాలు ఈ మాన్సూన్ లో పర్ఫెక్ట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రం జూన్ 20న థియేటర్లలో విడుదల కానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756